



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 8, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# జగిత్యాల జన ప్రభంజనం

## కిలోమీటర్ల పొడవునా కేసీఆర్‌నుచూసేందుకు జనం బారులు

### మీ వెంటే మేమంటూ నినాదాలు.. ట్రాఫిక్‌లోనే ఎంపీ, ఎమ్మెల్యేలు

### దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పథకాలు

### నిరంతర విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే

### ఇదంతా మన ఉమ్మడి కష్ట ఫలితమే అన్నకెసిఆర్

### దీనిని ఇలాగే కొనసాగించాలని జగిత్యాల సభలో పిలుపు



జగిత్యాల నుంచి, డిసెంబర్ 7: జగిత్యాల జనసంద్రమైంది. కనీవిని ఎరుగనిరీతిలో జననేతను చూసేందుకు.. తమ ప్రియతమ నేతకు మద్దతు పలికేందుకు లక్షలాదిగా జనం తరలివచ్చారు. జగిత్యాల గడ్డ భూమిపుత్రుడిని చూసి మురిసిపోయింది. బుధవారం జగిత్యాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన విజయవంతమైంది. జగిత్యాలలో నిర్వహించిన సీఎం సభకు జనం పోటెత్తారు. అడుగడుగునా అధినేతకు స్వాగతం పలికేందుకు గులాబీ శ్రేణులు పోటీపడ్డాయి. తమ పట్టణానికి వచ్చిన రాష్ట్ర ప్రగతిసారథికి జగిత్యాల జనం వీధుల్లోకి వచ్చి గౌరవ సూచకంగా సంఘీభావం తెలిపారు. తమ నేతకు విజయచిహ్నం చూపుతూ ఉత్సాహపరిచేందుకు కొందరు ప్రయత్నించగా మరికొందరు గులాబీ జెండాలను చేతపట్టుకొని కనిపించారు. 'జై కేసీఆర్ .. దేశ్ కీ నేత కేసీఆర్' అంటూ నినదించారు. మరికొందరు యువత.. 'దేశాన్ని మీరు నడిపించండి.. మేం మీ వెంటే ఉంటాం' అంటూ నినాదాలు చేస్తూ కేసీఆర్ కాన్వాయ్‌ను అనుసరించారు. కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, జిల్లా టీజీవో, టీఎన్జీవో ఉద్యోగ

2లో



# ఢిల్లీలో బీజేపీకి భంగపాటు

### మున్సిపల్ కార్పొరేషన్‌ను ఊడ్చేసిన ఆప్

### 15 ఏండ్ల బీజేపీ పాలనకు ముగింపు

### ఢిల్లీ అభివృద్ధికి మోదీ ఆశీర్వాదం కావాలి

### ఎన్నికల్లో విజయం అనంతరం కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించింది. రాజధాని నగరంలో ఏకపక్షంగా 15 ఏండ్లపాటు చక్రం తిప్పిన బీజేపీ కంచుకోటను ఆప్ బద్దలు కొట్టి చరిత్ర సృష్టించింది. ఢిల్లీలో మూడు కార్పొరేషన్లుగా ఉన్న పురపాలికను ఇటీవలే ఒకే కార్పొరేషన్‌గా మార్చారు. ఎంసీడీలోని మొత్తం 250 సీట్లకుగాను ఆప్ 134 సీట్లు గెలుపొందింది. బీజేపీ 104 వార్డుల్లో గెలువగా, కాంగ్రెస్ పార్టీ కేవలం 9 స్థానాలను మాత్రమే దక్కించుకున్నది. బీజేపీ ఢిల్లీ చీఫ్ ఆదేశ్ గుప్తా నియోజకవర్గంలోని 4 వార్డుల్లోనూ కమలం పార్టీ ఓటమి పాలవ్వడం గమనార్హం. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా చెప్పుకొనే బీజేపీ.. అతి చిన్న పార్టీ చేతిలో ఓడిపోయింది అని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ అన్నారు. తమది నీతి, నిజాయితీగల పార్టీ అని మరోసారి రుజువైందని చెప్పారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఎంసీడీ ఎన్నికలు నిర్వహించారు. బీజేపీ అధికారంలో ఉన్న ఈ రెండు రాష్ట్రాల్లో ఆప్ పోటీకి దిగింది. కేజ్రీవాల్ సహా ఆప్ కీలక నేతలందరూ ఆ రెండు రాష్ట్రాల్లో బిజీగా ఉన్న సమయంలోనే ఎంసీడీ ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఈ నెల 1, 5 తేదీల్లో గుజరాత్ ఎన్నికలు జరుగగా,

2లో

## ప్రపంచానికి భారత్ మార్గదర్శనం: మోదీ



భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవ అమృతకాలం జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో దేశం అభివృద్ధి

ప్రపంచానికి భారత్ మార్గదర్శనం: మోదీ

2లో



## 'వారాహి' యుద్ధానికి సిద్ధం

పవన్ కల్యాణ్ పర్యటనలకు వాహనం రెడీ

ట్విటర్‌లో పోస్టు చేసిన జనసేన అధినేత

2లో

## ఆర్బీఐ వరుస బాదుడు

మరో 0.35 శాతం రెపో రేటు పెంపు

ఏడు నెలల్లో 2.25 శాతం వడ్డింపు

2లో

ఆర్థికాభి వృద్ధి అంచనా 6.8 శాతానికి తగ్గింపు

ద్రవ్యోల్బణంపై పోరు ఆగదన్న కేంద్ర బ్యాంక్

## మల్లాపూర్ చేరుకున్న ప్రజా సంగ్రామ యాత్ర



మల్లాపూర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర బుధవారం మల్లాపూర్ మండలానికి చేరుకుంది. 10వ రోజు పాదయాత్రలో భాగంగా మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి వచ్చిన బండి సంజయ్‌ను డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో హెూటల్ వద్ద అగి టీ తాగి గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన నూతన శివాజి విగ్రహాన్ని అవిష్కరించారు. పాదయాత్రలో చిన్నారులను ఎత్తుకొని ముద్దాడారు. ఓబులపూర్ తండా మీదుగా మొగిలిపేట గ్రామానికి బయలు దేరారు. గ్రామ శివారులో నాయకులు రాత్రి బస ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, జగిత్యాల జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి ఇదే చివరి ఎన్నిక: వైఎస్ జగన్

### సమాజానికి వెన్నెముకలు బీసీలు



బిసిలను పదవులతో ఆదుకున్న ఘనత మాది

82వేల మంది బిసిలు వివిధ పదవుల్లో ఉన్నారు

చంద్రబాబుకు బిసి జపం తప్ప అభివృద్ధి పట్టదు

జయహో బిసి సభలో సిఎం జగన్

# 'వారాహి' యుద్ధానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

2024లో రాబోయే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమయ్యారు. అయితే, పర్యటన కోసం ప్రత్యేకంగా బస్సు సిద్ధమైంది. బస్‌కు సంబంధించిన వీడియోను పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. వారాహి.. రెడీ ఫర్ బ్యాటిల్' ట్యాగ్‌లైన్‌తో వీడియోను పోస్ట్ చేయగా.. ట్విట్టర్‌లో వైరల్‌గా మారింది. వాహనం, ట్రయల్ రన్‌ను హైదరాబాద్‌లో బుధవారం పవన్ కల్యాణ్ పరిశీలించారు. వాహనానికి 'వారాహి' అమ్మవారి అని పేరుపెట్టారు. దుర్గాదేవి సప్తమాతృకల్లో వారాహి అమ్మవారు ఒకరు. వారాహి అమ్మవారు అన్ని దిక్కులను కాచే అమ్మగా పురాణాలు చెబుతున్నాయి. సప్త మాతృకలు రక్త బీజుడు అనే రాక్షసుడిని సంహరించారు. ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించే లక్ష్యంతో జనసేనానికి రాష్ట్రవ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా వాహనాన్ని సిద్ధం చేస్తున్నారు.

**వారాహి ప్రత్యేకతలు...**

ఇటీవల కాలంలో పవన్ సభలు, రోడ్ షోలకు వెళ్లినప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఉదంతాలు ఎదురవుతుండడంతో వారాహి వాహనంపైనా... చుట్టుపక్కలా ప్రత్యేక లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు జనసేన నేతలు తెలిపారు. ఇక, వేలమందికి స్పష్టంగా వినిపించేలా అధునాతనమైన సౌండ్ సిస్టమ్‌ను వాహనంలో అంతర్భాగంగా ఉంటుంది. అలాగే, భద్రతా కారణాలరీత్యా వాహనానికి నలువైపులా సీసీటీవీ కెమెరాలు పెట్టి దాని ఫుటేజ్ ప్రత్యేక సర్వర్‌కు రియల్ టైంలో చేరేలా ఏర్పాటు చేశారు. ఇక, వాహనం లోపల పవన్‌తో పాటు మరో ఇద్దరు కూర్చునే వెసులుబాటు, వాహనం లోపలి నుంచి పైకి వెళ్లడానికి హైడ్రాలిక్ మెట్లు ఉంటాయి.

# ఆర్బీఐ వరుస బాదుడు



ఈ ఏడాది రెపో రేటు మే నెల నుంచి ఇప్పటివరకూ 2.25 శాతం రేట్లను అధికంచేసింది. ఆర్బీఐ వాణిజ్య బ్యాంక్‌లకు ఇచ్చే రుణాలపై వసూ లు చేసే వడ్డీ రేటును రెపో రేటుగా వ్యవహరిస్తారు. కేంద్ర బ్యాంకే అధిక రేట్లను వసూలు చేస్తున్నందున, వాణిజ్య బ్యాంకులు సైతం ఖాతాదారులకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను సహజంగానే పెంచేస్తాయి. ఆరుగురు సభ్యులున్న ఎంపీసీలో ఐదుగురు రెపో రేటును 6.25 శాతానికి చేర్చాలని ఓటు చేశారు. అలాగే సరళతర ద్రవ్య విధానాన్ని క్రమేపీ ఉపసంహరించేందుకు నలుగురు సభ్యులు మొగ్గుచూపారని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. ఎంపీసీ నిర్ణయాల్ని దాస్ వెల్లడిస్తూ ద్రవ్యోల్బణంపై ఆర్బీఐ పోరు ఆగదని, ధరల్ని అదుపులో ఉంచేందుకు ఆచితూచి ద్రవ్య విధాన చర్యల్ని తీసుకోవాల్సి ఉంటుందని కమిటీ అభిప్రాయపడిందన్నారు.

**ఫిబ్రవరిలో మరో పెంపు**

వచ్చే ఏడాది ఫిబ్రవరి పరపతి సమీక్షలో రిజర్వ్‌బ్యాంక్ మరోదఫా వడ్డీ రేట్లను పెంచవచ్చని రేటింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ద్రవ్యోల్బణంపై ఆర్బీఐ వైఖరి కఠినంగానే ఉన్నందున మరో రౌండు రేట్ల పెంపు ఉంటుందని, దాంతో రెపో రేటు 6.5 శాతానికి చేరవచ్చని యాక్యుటే రేటింగ్స్ అండ్ రీసెర్చ్ పేర్కొంది. అధిక వడ్డీ రేట్లు హౌసింగ్ డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని, ప్రత్యేకించి మిడ్, హై రేంజ్ విభాగంలో డిమాండ్ తగ్గుతుందని తెలిపింది.

**ఆర్థికాభివృద్ధికి కోత**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి అంచనాల్ని ఆర్బీఐ మరోసారి తగ్గించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠిన అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితుల కారణంగా 2022-23లో ఆర్థికాభివృద్ధి రేటు 6.8 శాతానికే పరిమితమవుతుందని రిజర్వ్‌బ్యాంక్ అంచనా వేసింది. ఈ అంచనాల్లో ఇప్పటికే రెండు దఫాలు, 7.8 శాతం నుంచి 7.2 శాతానికి, అటుతర్వాత 7 శాతానికి కత్తెర వేసింది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని పూర్తి సంవత్సరానికి 6.8 శాతం, మూడో త్రైమాసికంలో 4.4 శాతం, నాల్గో త్రైమాసికంలో 4.2 శాతం చొప్పున వృద్ధి రేటును దాస్ అంచనా వేశారు. 2023-24 ఏప్రిల్-జూన్‌లో జీడీపీ 7.1 శాతానికి, ఆ తదుపరి త్రైమాసికంలో 5.9 శాతం వృద్ధిచెందుతుందని భావిస్తున్నామన్నారు. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వేదికలో ఓ అదనపు సౌకర్యాన్ని తీసుకురావాలని ఆర్బీఐ నిర్ణయించింది. ఈ-కామర్స్ కొనుగోళ్లు, హోటల్ బుకింగ్స్, సెక్యూరిటీల్లో పెట్టుబడులు, షేర్ లావాదేవీల్లో కస్టమర్లకు ఉపయోగకరంగా ఈ ఫీచర్ ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. 'సింగిల్-బ్లాక్-అండ్-మల్టిపుల్ డెబిట్స్' ఫీచర్ ద్వారా యూపీఐపై మరింత విశ్వసనీయ లావాదేవీలను వినియోగదారులు జరుపుకోవచ్చని చెప్పింది. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ)పై ప్రజల్లో అనవసరపు భయాలను సృష్టించవద్దని ఆర్బీఐ గవర్నర్ దాస్ కోరారు. సీబీడీసీని సమర్థవంతంగా చలామణిలోకి తెస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈడీ వంటి ఏజెన్సీలు దాడులు చేసే అవకాశాలపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రస్తుతం నగదుపై ఐటీ శాఖ నిబంధనలే సీబీడీసీకి కూడా వర్తిస్తాయని స్పష్టం చేశారు.



## రైలు, ఫ్లాట్ ఫామ్ మధ్య ఇరుక్కుపోయిన యువతి

విశాఖపట్టణంలోని దువ్వాడ రైల్వేస్టేషన్ లో శశికళ అనే విద్యార్థిని ప్రమాదవశాత్తు రైలు, ఫ్లాట్ ఫామ్ మధ్య ఇరుక్కుపోయింది. స్టేషన్?లో ఆగి ఉన్న రైలు నుంచి కిందికి దిగుతుండగా ఈ ఘటన జరిగింది. భాదితురాలి అరుపులు విని.. రైల్వే సిబ్బంది రైలును స్టేషన్ లోనే నిలిపివేశారు. ఆమెను కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. గంటన్నరపాటు నరకయాతన అనుభవించిన ఆమె చివరికి ప్రాణాలతో బయటపడింది. ఫ్లాట్ ఫామ్ ను పగులగొట్టి యువతి ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అన్నవరానికి చెందిన శశికళ దువ్వాడలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఎంసీఏ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.

# ఢిల్లీలో బీజేపీకి భంగపాటు

(మొదటి పేజీ తరువాయి)

4న ఎంసీడీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. కేజ్రీవాల్ సహా ఆప్ కీలక నేతలెవ్వరూ పెద్దగా ప్రచారం చేయకపోయినా ఎంసీడీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ తరఫున ఏడుగురు ముఖ్యమంత్రులు, 17 మంది కేంద్ర మంత్రులు, 100 మంది ఎంపీలు ప్రచారం చేశారని, అయినప్పటికీ నగర ప్రజలు ఆప్‌కే పట్టం కట్టారని సంజయ్‌సింగ్ అన్నారు. ఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో సంబురాలు మిన్నంటాయి. 'అచ్చే హోంగే పాంచ్ సాల్.. ఎంసీడీమే భీ కేజ్రీవాల్ (ఎంసీడీలోకి కూడా కేజ్రీవాల్ వచ్చినందున వచ్చే ఐదేండ్లు బాగుంటాయి) అని రాసి ఉన్న భారీ హోర్డింగులను కార్యకర్తలు ఏర్పాటుచేశారు.

**ప్రధాని ఆశీర్వాదం కావాలి**

ఎంసీడీలో ఆప్ విజయం అనంతరం పార్టీ కార్యాలయంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఢిల్లీని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని, ఇందుకు బీజేపీ, కాంగ్రెస్ సహా అందరి సహకారం కావాలని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ప్రధాని ఆశీర్వాదం ఉండాలని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కేజ్రీవాల్ విజయాన్ని ఆపాలని బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికే నగరవాసులు పట్టం కట్టారని అన్నారు. కేజ్రీవాల్‌పై బీజేపీ చల్లుతున్న



బురదను తుడిచేసిన ఢిల్లీవాసులు ఎంసీడీ బాధ్యతలను కూడా తనకే కట్టబెట్టారని అన్నారు.

**మద్యం కుంభకోణాన్ని పట్టించుకోని ఢిల్లీ**

ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు బీజేపీ పన్నని కుయుక్తి లేదు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆప్ మంత్రి, ఇతర నేతల హస్తముందంటూ తీవ్రస్థాయిలో ప్రచారం చేశారు. జైలులో ఉన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ వీవీఐపీ సదుపాయాలు పొందుతున్నారంటూ రోజుకో వీడియో విడుదల చేశారు. మద్యం కుంభకోణం చుట్టే ఎంసీడీ ఎన్నికలను తిప్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఢిల్లీ వాసులు ఇవేవీ నమ్మకుండా 'ఆమ్ ఆద్మీ' వైపే నిలుచున్నారు.

# ప్రపంచానికి భారత్ మార్గదర్శనం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పాత్రను కూడా పోషించే అవకాశం వచ్చిందని ప్రధాని మోదీ చెప్పారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు బుధవారం ప్రారంభమవడంతో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అధికారికంగా రాజ్యసభ చైర్మన్ స్థానంలో ఆసీనులవడాన్ని మోదీ స్వాగతించారు. 'భారతదేశం ఇప్పుడే జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. మనం అమృతకాలంలో ప్రయాణం ప్రారంభించిన సమయం కూడా ఇదే. ఇలాంటి చారిత్రక తరుణంలో రైతు బిడ్డ, సైనిక స్కూల్‌లో చదివిన ధన్‌ఖడ్ సమర్థ నాయకత్వం ఈ సభకు దక్కడం శుభపరిణామం' అని మోదీ కొనియాడారు. అలాగే, సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల జెండాకు మోదీ వందనం చేశారు. అంతకుముందు మోదీ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు మరింత ఉత్పాదకంగా జరిగేలా అన్ని పార్టీల నేతలూ సహకరించాలని కోరారు. తరచుగా అవాంతరాలు, వాయిదాలతో సభలో మాట్లాడ లేకపోతున్నామని, చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రతిపక్షాలు సహా అనేకమంది పార్లమెంటేరియన్లు, యువ ఎంపీలు తనకు చెప్పారన్నారు. ఈ బాధను అర్థం చేసుకొని ప్రస్తుత సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని అన్ని పార్టీల నేతలనూ కోరారు. 'భారత్ చాలా పెద్దదేశం. ప్రజాస్వామ్యానికే తల్లి. అనేక భిన్నత్వాలు, సామర్థ్యాలు ఉన్న భారతదేశం గురించి తెలుసుకునే అతి పెద్ద అవకాశం ప్రపంచానికి లభించింది. ఇలాంటి తరుణంలో దేశం అభివృద్ధిలో మరింత ఉన్నతికి చేరేలా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకొంటారనే ఆశాభావం నాకుంది' అన్నారు.

**సబ్ కా సాథ్ సబ్ కా వికాస్..**

# సబ్ బక్వాస్ : సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 7 : మేక్ ఇన్ ఇండియా పేరుతో కొత్త పరిశ్రమలు తెస్తామని డాంబికాలు పోయిన కేంద్రప్రభుత్వం ఉన్న పరిశ్రమలను కూడా మూసేస్తున్నదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు విమర్శించారు. 'అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టుగా పరిస్థితి తయారైందని పేర్కొన్నారు. జగిత్యాలలో బుధవారం నిర్వహించిన బహిరంగసభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు, ప్రధాని నరేంద్రమోదీ ఎనిమిదేండ్ల పాలనపై నిప్పులు చెరిగారు. మోదీ నినాదాల వెనుక ఉన్న మోసాన్ని ఎండగట్టారు. 'మేకిన్ ఇండియా అంటే ఏంది? దాని ద్వారా వచ్చిన పరిశ్రమలు ఎన్ని? పిలగాండ్లు కాల్చే పటాకులు చైనా నుంచి రావడమా? పతంగులు ఎగరేసే మాంజా దారం చైనా నుంచి వస్తదా? దీపావళికి పెట్టే దీపంతలు కూడా చైనా నుంచి వస్తయా? ఆఖరికి భారత జాతీయ జెండా కూడా చైనా నుంచి దిగుమతి కావడమా? ఇదా మేకిన్ ఇండియా? ఊరూరా చైనా బజార్లు వెలుస్తున్నాయి. కోరుట్ల మిషన్ దవాఖాన పక్కన, జగిత్యాల అంగడి గద్దెల కాడ, కరీంనగర్ సర్కర్ గ్రౌండ్.. ఒకటేమిటి ఊరూరా చైనా బజార్లు ఎందుకు వెలుస్తున్నాయి? ఇండియా బజార్లు యాడపోయాయి? గోర్ల కత్తెరలు, కుర్చీలు కూడా చైనా నుంచి రావాల్నా? అవి కూడా మనకు చేయరాదా? ఎవరిని ప్రోత్సహిస్తున్నారు? దేశంలో పరిశ్రమలు మూత పడుతున్నాయి. లక్షల మంది ఉద్యోగాలు ఊడిపోతున్నాయి? పెట్టుబడిదారులు దేశాన్ని విడిచిపోతున్నరు. ఇదేనా మేకిన్ ఇండియా? ఎన్ని రోజులు ఈ మోసపు నినాదాలు? డంబాచారాలు? యువకులు, మేధావులు ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పిడికిలెత్తాలి. అండగా నేనుంటా' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.



**కరెంట్‌ను ఎట్ల ప్రైవేటీకరిస్తరు?**

విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. 'కరెంటు ప్రైవేటీకరణ చేస్తం. మీటర్లు పెడతం. ముక్కుపిండి వసూలు చేస్తం అని మాట్లాడుతున్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తే అదేదో రేవ్‌డీ కల్చర్ అని ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఎన్‌పీఏల పేరిట ఇప్పటికే రూ.14 లక్షల కోట్ల ప్రజలు ఆస్తులను కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం దోచిపెట్టింది' అని ధ్వజమెత్తారు. కరెంటు ప్రైవేటీకరణ చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. దశాబ్దాలుగా ప్రజల సొమ్ముతో రూ.లక్షల కోట్ల విలువైన సబ్‌స్టేషన్లు, జనరేటింగ్ స్టేషన్లు, కండక్టర్లు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని, వాటన్నింటినీ నామమాత్రపు ధరలకు, ఇష్టమైన కార్పొరేట్లకు ఇచ్చేసి, ప్రజలపై రాళ్లు ఎత్తి బిల్లులు వసూలు చేస్తమంటున్నారని మండిపడ్డారు. ఈ ఆరాచం కొనసాగితే పెట్టుబడిదారుల రాజ్యమైతది తప్ప పేద ప్రజల సంక్షేమం ఉండబోదని సీఎం పేర్కొన్నారు. ఆ దిశగా అందరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబుకి ఇదే చివరి ఎన్నిక: వైఎస్ జగన్

విజయవాడ: రాబోయే 2024 ఎన్నికలు ఖచ్చితంగా చంద్రబాబుకు చివరి ఎన్నికలేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఈ సారి మా టార్గెట్ 175 నియోజకవర్గాలకు 175 సీట్లు గెలుస్తామని చెప్పారు. రాజ్యాధికారంలో భాగస్వాములను చేసేందుకు వైసీపీకి 85 వేల మంది బీసీ నేతల సైన్యం ఉందని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, 56 బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన బీసీ మండల, గ్రామస్థాయి ప్రజాతినిధులతో బుధవారం వైసీపీ జయహో బీసీ మహాసభను నిర్వహించింది. ఈ సభలో సీఎం జగన్ కీలకోపన్యాసం చేశారు.




**నిజాయితీకి.. వెన్నుపోటుకు మధ్య జరిగే యుద్ధం**

రానున్న ఎన్నికల్లో మారీచులు, పెత్తందారులతో యుద్ధం చేయక తప్పదని జగన్ అన్నారు. చంద్రబాబు, ఆయన బ్యాక్‌బోన్ ఎల్లో బ్రదర్స్, దత్తపుత్రుడు ఏ సామాజిక వర్గానికి ప్రతినిధులో ఆలోచన చేయాలి. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని.. నిస్సిగ్గుగా కోర్టులో కేసు వేస్తున్నారని.. చివరికి అన్ని ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మూడు రాజధానులు పెడదామంటే అడ్డుకుంటున్నారని జగన్ ఆరోపించారు. పెత్తందారుల అర్థిక లబ్ధి కోసం చంద్రబాబు నిరంతరం తపిస్తుంటారని, పేదల గురించి ఆలోచించే తీరిక బడా పెత్తందారులు చంద్రబాబు బినామీలకు లేదన్నారు. వైసీపీ అన్ని వర్గాల సమానత్వానికి ప్రతీక అని సీఎం జగన్ అన్నారు. నిజాయితీకి వెన్నుపోటుకు మధ్య జరిగే ఈ యుద్ధంతో వైఎస్సార్ సీపీని నడిపించే బాధ్యత బీసీలు తీసుకోవాలని జగన్ కోరారు. బీసీలను మూడున్నర దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ వారు ఉపయోగించుకున్నారే తప్ప చేసిందేమీ లేదన్నారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ క్లాస్, చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా బీసీ కులాలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశామని వివరించారు. రాబోయే 2024 ఎన్నికల్లో ఇంతకు మించిన గెలుపు ఖాయమని.. రాష్ట్రంలోని 175 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తామని అన్ని నియోజకవర్గాల్లో గట్టిగా చెప్పాలని జగన్ పిలుపునిచ్చారు.

# ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మిత్రులు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఫోటోగ్రాఫర్స్ సహకారంతో,అమన్ గల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కాడిగె సత్యం ఆధ్వర్యంలో చనిపోయిన మిత్రుడు కీ.శే మల్లేష్ భార్యకి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇంత గొప్ప కార్యంలో భాగస్వాము" పంచుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరే పెల్లి శేఖర్ కోశాధికారి శివలింగం గౌడ్, రంగారెడ్డి జిల్లా లోని వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు ఆమనగల్ మండల్ ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు కాడిగె సత్యం మొదలైన వారు పరమశించి రాష్ట్ర కమిటీ నుండి(10000) పదివేల రూపాయల సహాయం అందజేశారు అలాగే రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల నుండి (40000) వేల రూపాయలు సహాయాన్ని మల్లేష్ భార్య మమత కి చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ దొడ్డు శ్రీశైలం ప్రశాంత్ రెడ్డి గణేష్ వెంకటేష్ ఏం గిరి ఎంఏ హలీం శ్రీకాంత్ తిరుపతయ్య నాగేష్ రాజు ప్రవీణ్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ విద్యార్థులకు 230 ప్లేట్ల పంపిణీ

### అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు మహేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లులో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు 230 ప్లేట్లను పంపిణీ చేయడం జరిగింది అలాగే ప్రతి ఒక్కరు మహనీయులు బాటలో నడుస్తూ వారికి ఆదర్శంగా నిలవాలని పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని సేవ భావాలతో ముందుకు సాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ముందు నడుస్తు నిరుపేద విద్యార్థులకు నా వంతు సహాయం లో కృషి చేస్తున్న అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి అబ్దుల్ హాఫీజ్,బుద్ధాస్ చేస్ అకాడమిక్ మీసాల రమేష్, యువజన నాయకులు లండం చిన్న జంగయ్య, వడ్డేమోని శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు





## కుటుంబ పెద్దను కోల్పోయిన అరుణకు ఆర్థిక సహాయం అందజేసిన సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామ వాసి రావుల మల్లేష్ ఇటీవల విద్యుత్ ప్రమాదంతో మరణించిన మల్లేష్ సతీమణి అరుణ వారి కుమారుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో గుండాల బిజెపి మండల అధ్యక్షులు మరాఠీ బీరప్ప స్థానిక సర్పంచ్ రావుల మల్లేష్ యాదవ్ ఆలేరు నియోజకవర్గం పింగళి విజయ్ రెడ్డి గుండాల బిజెపి నాయకులు కోడెల రవి మల్లె మంతల కృష్ణ సత్తి యాదగిరి రమణ మధుకర్ రెడ్డి నోముల రాములు జంపాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## తాటిచెట్టు నుంచి జారిపడి గాయాలపాలైన పోనగాని శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : గుండాల మండలం తుర్కల షాపురం గ్రామ వాసి పోనగాని శ్రీకాంత్ గౌడ్ తాటి చెట్టు పైనుండి జారిపడి గాయాలపాలైన శ్రీకాంత్ గౌడ్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరాఠీ బీరప్ప పింగళి విజయ్ రెడ్డి సోన గాని అంజయ్య సోనా గాని సోమన్న జక్కుల స్వామి రణమల్ల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## కడమోని సుప్రియ కు ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామపంచాయితీలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం గ్రామానికి చెందిన కడమోని సుప్రియ కి అమనగల్ లోని పద్మ నర్సింగ్ హోమ్ హాస్పిటల్లో అపండెక్స్ ఆపరేషన్ జరిగింది ఈటి విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సుప్రియ కి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్ ,వీరన్నపల్లి సర్పంచ్ లింగం గౌడ్ ,ఖానాపూర్ సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య గౌడ్ మరియు ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ ,భరత్ ,శివ మరియు విజేందర్ పాల్గొనడం జరిగింది



## పర్యావరణ ప్రాజెక్టు ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం రాయగిరి విద్యా జ్యోతి హై స్కూల్ లో 60వ సైన్స్ గణిత మరియు పర్యావరణ ప్రాజెక్ట్ ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శాసనమండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లా ప్రజా పరిషత్ ఈ సి ఓ సి హెచ్ కృష్ణారెడ్డి ఎంపీపీ శ్రీమతి నరాల నిర్మల జడ్పిటిసి బీరు మల్లయ్య డీఈవో నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## బిజెపి నేత నూకల నరసింహారెడ్డికి మాతృవియోగం

### పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నూకల నరసింహారెడ్డి మాతృమూర్తి నూకల కొండమ్మ (79) పార్థివ దేహానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస గౌడ్ , మంగళవారం మధ్యాహ్నం 1-52 ని" లకు నల్లగొండ పురపాలక పరిధిలోని పానగల్లు లో వారి నివాసంలో పరమపదించారు.నేడు మధ్యానం శ్రీనివాస్ గౌడ్ కొండమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కొండమ్మ గారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిజెపి కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డీ ,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి ,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్,పులకరం బిక్షం, అవుల మధు,గోనె ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండదండగా తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### దరువుల మంజుల పూర్తి ఇంటి నిర్మాణానికి సహాయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలో ఎల్ ఎల్ బి వరకు చదివి ఉండడానికి ఇల్లు కూడా లేని పరిస్థితిలో ఉన్నా వికలాంగు రాలైనా దరువుల మంజుల ఇంటి నిర్మాణానికి స్థానిక జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణానికి సరిపడా ఇటుక ఇసుక సిమెంట్ కంకర సీకులు ఇప్పించి ఇంటి నిర్మాణం చేస్తున్నారు ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ మ యొక్క ఇంటి నిర్మాణానికి సహాయపడిన మంచి మనసున్న మహారాజు పేద ప్రజల పాలిట దేవుడిలా తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సనమోని నరేష్ రాజ్ వార్డు సభ్యులు దరువుల రాజు శ్రీను, రమేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

సిద్దిపేట వార్త మిర్రర్ : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన పాల భవానికి సి ఎం సహాయ నిధి నుండి 22,500 రూపాయలు మంజూరు కాగా మంజూరైన చెక్కులను బుధవారం కుకునూర్ పల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం యదవ్(శివ), గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పాల శంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధి పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల శ్రీనివాస్, పాల నరేష్ గౌడ్, రవి , అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా సత్తు వెంకట రమణ రెడ్డి ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు.తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన సి.ఎం కె సి ఆర్ మంత్రి కె టి ఆర్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లకు ఎం. యల్. ఏ మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి మరియు సహకరించిన జిల్లా ఎంఎల్ఏ లకు, ఎంపీ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి. క్రుపేష్, స్థానిక కార్పొరేటర్ యస్. అర్జున్ మరియు తె. రా. స నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరయ్యాన .అందెల

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నాదర్ గుల్ సర్దార్ నగర్ లో జరిగిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. బడంగ్ పేట కార్పొరేటర్ అమితా శ్రీశైలం చారి కుమారుడు సందీప్ కన్నెస్వామి అయ్యప్పపూజలో పాల్గొని గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి సహా స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ లో జరిగిన కృష్ణకాంత్ అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు అశోక్ స్వామి గౌడ్ మహేందర్ గౌడ్ తో కలిసి హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు చేశారు

## సంక్షేమ కార్యక్రమాలలో తెలంగాణకు సాటి గాని పోటీ గాని ఎవరూ లేరు

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణలో సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేవని కెసిఆర్ పరిపాలన విధానం సంక్షేమ పథకాల ప్రక్రియ నేడు భారతదేశం ప్రజలు దేశం మొత్తం కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు కెసిఆర్ ని భారత ప్రజలు ప్రధానిగా చూడాలని తెలంగాణ సంక్షేమ పథకాలు భారతదేశ మొత్తం అమలు కావాలనే భరతావని కోరుకుంటున్నాని తెలియజేశారు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి



## ఎంబీబీఎస్ సీటు సాధించిన మహేశ్వరుని అభినందించిన సుదగాని హరిశంకర్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : బీబీనగర్ మండల కేంద్రంలో అమృత శివకుమార్ గార్ల కుమార్తె మహేశ్వరి ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ మహేశ్వరుని అభినందించారు ఈ కార్యక్రమంలో అనంతుల తిరుమలరెడ్డి చామకూర శ్రీధర్ గౌడ్ అమృతం శశాంక్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి జగదీశ్వర్ రెడ్డి నీ వివాహ మహోత్సవానికి ఆహ్వానం పలికిన మద్ది దివాకర్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డినీ తన కుమారుని వివాహానికి హాజరుకావాలని పెళ్లి పత్రిక అందజేసిన మద్ది దివాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తాజ్పూర్ టిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు

# డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రాం అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి

## తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి




మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సభలో ముఖ్య అతిధిగా హాజరై వారి విగ్రహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఒక భారతదేశం లోనే కాదు ప్రపంచం మొత్తం కీర్తింప బడుతున్న వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు బడుగు బలహీన వర్గాలకు,దళితులకు, వెనకబడిన తరగతులకు ప్రతీ ఒక్కరికీ సమానత్వం ఉండలని పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు అందరికీ సమానత్వం ఉండాలని, అందరికీ ఓటు హక్కు ఉండాలని, అందరూ సమానంగా ఉండాలని పాటు పడిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు ఆయన మన ముందు లేకపోవచ్చు కాని, అయన రాసిన భారత రాజ్యాంగం లో ఆయన మనకు ఎప్పుడు కనిపిస్తూనే ఉంటారు అని అన్నారు ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ని స్పూర్తిగా తీస్కుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ బొజ్జ రమేష్ రెడ్డి, వైస్సార్సీపీ నియోజకవర్గ అధ్యక్షులు చీమర్ల అర్జున్ రెడ్డి,మాడ్గుల వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్,ఉప సర్పంచ్ బిర్రె శ్రీశైలం,సుద్దపల్లి ఎంపీటీసీ గ్యరా వెంకటయ్య,పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య గౌడ్,కార్యక్రమం నిర్వాహకులు బరిగేల రాములు, బందెల జగన్,వార్డు సభ్యులు మహేష్ నాయకులు సురమల్ల చెన్నయ్య, రైతు సమానవ్య సమితి అధ్యక్షులు పాలకూర్ల రాజు గౌడ్,వడ్డెమోని.యాదయ్య,చలమంద గౌడ్, నందిశ్వర్ గౌడ్, నాగిళ్ళ మహేష్, చలి చీమల సతీష్, సుమన్ నాయక్,రఘు, అంజి నాయక్,వివిధ గ్రామాల నాయకులు,యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు

# నూతన సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా అజీమ్

## మాజీ ఎమ్మెల్యే ఏ ఐ సి సి సభ్యులు చల్లా వంశీధర్ రెడ్డి ప్రజా సేవకుడు టిటిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 :: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండల ఏ ఐ సి సి కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి నా పై నమ్మకంతో నన్ను సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమించినందుకు వంశీచంద్ రెడ్డి కి ధన్యవాదాలు కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై అహర్నిశలు కష్టపడి రాబోయే రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జండా ఎగరడం ఖాయం ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ కడ్తాల్ మండల అధ్యక్షులు యాట నర్సింహ తలకొండపల్లి మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిక్క నాయక్ కడ్తాల్ ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్ తలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి మైనారిటీ నాయకులు ఆరిఫ్ ఉప సర్పంచ్ శ్రీశైలం మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు జనార్దన్ గౌడ్ కృష్ణ పారేశ్ శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ శబ్బు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన రైతులకు విద్యార్థులకు శాపమా?

## టీపీసీసీ నాయకులు జువ్వడి కృష్ణారావు సూటి ప్రశ్న



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 07 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జగిత్యాల జిల్లాలో పర్యటన చేస్తే రైతులను అరెస్టు చేసి జైల్లో పెడతారా అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు అలాగే విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే విధంగా స్కూలు మూసివేస్తారా అని సూటిగా ప్రశ్నించారు ఈరోజు పత్రికా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడొచ్చు సీమాంధ్ర పాలకులు కూడా ఇంత దుర్మార్గంగా పరిపాలన చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు నిజాం నవాబ్ వారసుడిగా ఎనిమిదో నిజాంగా ప్రజలను ఇబ్బందుల గురి చేస్తూ పరిపాలన చేస్తున్నాడని అన్నారు తెలంగాణ రాష్ట్రం వస్తే నిజాం చెక్కరకర్మాగారాన్ని 100 రోజుల్లోనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడిపిస్తామని హామీ ఇచ్చి ఇందుకు విరుద్ధంగా ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేశారని దీనిపై రైతులు ఎక్కడ నిలదీస్తారో అని భయపడి రైతులను ముందస్తుగా అరెస్టు చేయించి వివిధ పోలీస్ స్టేషన్లో బంధించడం కెసిఆర్ నియంత పాలనకు నిరంకుశత్వానికి నిదర్శనమని జువ్వాడి కృష్ణారావు అన్నారు అలాగే ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జగిత్యాల జిల్లాలో పాఠశాలలన్నీ మూసివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఇలాంటి దుర్మార్గపు పాలనపై ప్రజలు రానున్న రోజుల్లో సంఘటితమై తగిన రీతిలో బుద్ధి చెప్తారని జువాడి కృష్ణారావు హెచ్చరించారు



## హనుమాన్ దేవాలయానికి శంకుస్థాపన చేసిన మాజీ ఓబిసి మెంబర్ తల్లోజు ఆచారి

### మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పురపాలక సంఘం ఆమనగల్లు పరిధిలోని నుచ్చుగుట్ట తండాలో నుచ్చుగుట్ట తండా గేటు దగ్గర నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఓ బి సి మెంబర్ తల్లోజు ఆచారి మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మరియు కౌన్సిలర్ నరసింహ. సభ్యులు కోఆప్షన్ సభ్యులు తండావాసులు నరేందర్ సంతోష్ ,చందు ,రవి తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం కదిలింది...

## మానవత్వం చాటుకున్న రాయల్ దాబా యజమాని



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 07 : నిస్సహాయ స్థితిలో వెళుతున్న బాటసారికి చేయూతనిచ్చిన కోరుట్ల రాయల్ దాబా యజమాని ఎండి కలీం, ఐ యూ ఏం యూత్ సభ్యులు వివరాలకు వెళ్ళితే మహారాష్ట్ర ప్రాంతం లోని దెగ్లూర్ కు చెందిన వలస కూలీకు యజమానులు మొండి చేయి చూపారు. పొట్ట చేతపట్టుకొని వరంగల్ నుంచి కోరుట్ల వరకు నాలుగు రోజుల నుండి నడుచుకుంటూ మహారాష్ట్ర దెగ్లూర్ గ్రామం కు బయలుదేరిన వలస కూలి చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ కోరుట్ల పట్టణం లోని రాయల్ దాబా దగ్గర నుండి కాలినడకన వెళ్తుండగా రాయల్ దాబా యజమాని ఎండి కలీం మరియు ఐయూఎం యూత్ సభ్యులు ఎండీ అలీమ్, ఎండి వాజిద్ గమనించి దగ్గరికి పిలిచి.తను పడుతున్న కష్టాల గురించి తెలుసుకొని.టీ బిస్కెట్ అందజేశారు అనంతరం నిజామాబాద్ వరకు వెళ్ళుటకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు అక్కడినుండి దెగ్లూరు వెళ్లడానికి కొన్ని డబ్బులు అందజేశారు. మీరు చేసిన మంచి పనికి పలువురు అభినందించారు.

# మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్, ఉద్యోగ భద్రత కల్పించాలి: మున్సిపల్ కార్మికుల వినతి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : పురపాలక సంఘములలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది గత సంవత్సర కాలంగా రావాల్సిన బకాయిలు రాకపోవడంతో సిబ్బంది నాలా అవస్థలు పడుతున్నార. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కరోనాకాలంలో వారు చేసిన సేవలకు జీతం మీద 30% వేతనం అదనంగా ఇవ్వాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ జిఓ జారీ చేసిన నేటి వరకు బకాయిలు చెల్లించలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్ కు వినతిపత్ర%శీ% సమర్పించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు దళిత బంధు, డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీలో ఇస్తున్నట్లుగానే కనీస వేతన 21వేలు తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. జీవో 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, పాపిరెడ్డి, యూనియన్ నాయకులు సిహెచ్ వెంకన్న, వెంకటేశ్వర్లు ఎస్ మోహన్, లింగమ్మ, సూరారం సైదమ్మ, వస్కుల లక్ష్మమ్మ, చిన్ని, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవంలో

# పాల్గొన్న వంగ మధుసూదన్‌రెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలో కాత్యాయని గార్డెన్ గౌడ సంఘం నందు బద్దం గణేష్ గౌడ్ గురు స్వామి 18వ మెట్టు మహా పడిపూజ అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన మహా పడిపూజా మహోత్సవంలో ఈరోజు వంగ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి పడిపూజా మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అయ్యప్ప స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.



## ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ అద్వర్యంలో మాలధారులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం 38 వ రోజు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అశోక్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధారణ వేసిన స్వాములకు నల్లమోతు భాస్కరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం 38 రోజులైనా సందర్భంగా బుధవారంశాసన మండలి సభ్యులు శ్రీ.మంకెన కోటిరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్లు కోటిరెడ్డి గారికి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వాములకు అన్నప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, తెరాస పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బంటు రమేశ్, తెరాస పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, వింజం శ్రీధర్, పునాటి లక్ష్మీనారాయణ, ఆయిల్ శ్రీను, తిరుమలగిరి వజ్రం, సాదినేని శ్రీనివాస్, ఓగ్గు జానయ్య, పత్తిపాటి నవాబ్, కునల గోపాలకృష్ణ, కందగట్ల అశోక్, పున్నా నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బైరం గోపి, చీన్యా నాయక్, బోయ సైదులు, ఏలుగుబెల్లి నాగరాజు, నల్లగంతుల నాగభూషణం, కడియం సైదులు, మిత్ర, సచిన్, షైక్ నాగుల్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 50 మంది నాయకులు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మున్సిపాలిటీలో వివిధ పార్టీల 50 మంది నాయకులు కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత యాదాద్రి వెంచర్లో వంగుర్ మండల శ్రీనివాస్ గుప్త కలర్ రూఫింగ్ ఇండస్ట్రీ ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ బాలస్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ మరియు మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి లోని నుచ్చుగుట్ట తండాలో ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం లొ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్ని అనంతరం ప్రతి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లొ జడ్పీటీసీ నేనావత్ అనురాధ పత్య నాయక్ ఆమనగల్ మార్కెట్ యార్డ్ చెర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్ తోట గిరి యాదవ్. చుక్క నిరంజన్ గౌడ్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. విటాయిపల్లి రమేష్. కంబాలపల్లి అల్లాజీ. మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బాంబుల ఫ్యాక్టరీ మూసివేతకై పోరాటం

### టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని అన్మస్పల్లి గ్రామంలో ఉన్న బాంబుల ఫ్యాక్టరీ మూసివేయాలని కడ్తాల్ తెరాస పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో అన్మస్పల్లి గ్రామం నుండి 200 మందితో పెద్ద ఎత్తున ర్యాలీతో ఫ్యాక్టరీ వరకు బయలుదేరి అక్కడ నిరసన కార్యక్రమం తెలిపారు ఎంత కష్టం వచ్చిన ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఈ పోరాటం ఆగదు అని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఈ ఫ్యాక్టరీ మూసివేసే వరకు ఈ ఉద్యమము ఆగదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కర్తాల్ మండలం జడ్పిటిసి దశరథ్ నాయక్ జోగు వీరయ్య సర్పంచ్ యాదయ్య సర్పంచ్ శంకర్ ఎంపిటిసి రమేష్ లలపతి బద్య శ్రీను పాండు డిప్యూటీ సర్పంచ్ అబ్బు రమేష్ కృష్ణ యాదవ్ నేనావత్ మరి నినావత్ శాంతి లక్ష్మి బిచ్చలి సోమ్లా పరమేష్ హరి రాజు జన్య కైలిక మహేష్ మల్లేష్ రాజు మాధవ్ మహేష్ లక్ష్మణ్ రమేష్ ప్రశాంత్ సురేష్ మహేష్ కాసగళ్ల రమేష్ హరికృష్ణ ప్రశాంత్ బండారి రవి కల్లూరి రమేష్ భాస్కర్ నరేందర్ కడ్తాల్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మంగళపల్లి మహేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు

# బీసీ రిజర్వేషన్లు పెంచడమా లేక ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయడమా.. తెలంగాణా ప్రభుత్వం వెంటనే తెల్చుకోవాలి

### బీసీ రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేశ్



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ : తెలంగాణ బీసీ నిరుద్యోగుల పాలిట శాపంలా ఆంధ్ర ప్రాంతపు 26 కులాలు రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ రిజర్వేషన్ లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాట ఆడుతున్నాయని దాసు సురేష్ తెలిపారు .రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను అమలును ఆపడమా లేక బీసీ రిజర్వేషన్ లను 52 శాతానికి పెంచడమా అనే విషయాన్ని వెంటనే తెలంగాణ ప్రభుత్వం తెల్చుకోవాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి కన్వీనర్ దాసు సురేష్ బుధవారం బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల అత్యవసర సమావేశంలో పేర్కొన్నారు.. 26 కులాలను బీసీలలో కలపడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణపై బీసీ ముఖ్య నాయకులు దీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ముసుగులో ఆడుతున్న రాజకీయ ఆటకు బలహీన వర్గాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . సామాజిక వెనుకబాటుతనాన్ని అనుసరించి కొన్ని వర్గాలను బీసీలలో చేర్చవచ్చనే 127 వ రాజ్యాంగ సవరణను తమ రాజకీయ అవసరాలకోసం వినియోగించుకుంటూ ప్రభుత్వంలో కొనసాగుతున్న పార్టీలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఉద్యోగ నియామకాల్లో బిసి రిజర్వేషన్ శాతాన్ని పెంచకుండా 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తూ, తెలంగాణలో 26 కులాలను బీసీల్లో చేర్చాలన్న ప్రభుత్వ ఆలోచనతో ఇక్కడి నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు . ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా గుడ్డిగా ,మొండిగా వ్యవహరిస్తే బీసీ విద్యార్థులు ,నిరుద్యోగుల నిరసనలతో రాష్ట్రంలో అగ్గి రాజుకుంటుందని హెచ్చరించారు.. మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అవుతుందనే విషయం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు.. బీసీ ల రిజర్వేషన్ లను పక్క రాష్ట్రాలైన తమిళ నాడు (69 శాతం ) ఛతీస్ ఘడ్ (74 శాతం ) ఝార?ండ్ (64 శాతం ) మాదిరిగా తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్లో సహితం బీసీ రిజర్వేషన్ లను 50 శాతానికి పెంచిన తరువాతే కొత్త కులాలను బీసీ లలో కలిపే ఆలోచనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలన్నారు..ఆలా కాకుండా తెలంగాణ లోని అగ్రవర్ణాల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ఆంధ్రప్రాంతపు 26 కులాలు అడ్డు రావద్దు అనే ఆలోచనతో , తెలంగాణలోని అగ్రవర్ణాలు ప్రభుత్వంపై తీసుకువస్తున్న ఒత్తిడికి గురై ఆ భారాన్ని అమాయకులైన బీసీ ల పై మోపడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు ..26 కులాలను 2017 లో ఇదే టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల జాబితా నుండి తొలగించి తాము నిజమైన తెలంగాణ వాదులుగా చిత్రీకరించుకోవడానికి ప్రయత్నించి 2018 ఎన్నికలలో గెలిచిందన్నారు. ప్రస్తుతం బీ ఆర్ ఎస్ గా అవతరించే క్రమంలో ఆంధ్ర ప్రాంతపు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి తొలగించిన ఆయా కులాలనే మరలా బీసీ జాబితాలో చేర్చడానికి కుత్సిత ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. స్థానిక స్థితిగతులను, సామాజిక వెనుకబాటుతనాన్ని అనుసరించి రాష్ట్రాలు కొన్ని వర్గాలను బీసీలలో కలిపే అవకాశాన్ని కల్పించిన 127 వ రాజ్యాంగ సవరణను తెలంగాణ ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం, వచ్చే ఎన్నికలలో తమ అవకాశాలను మెరుగు పర్చుకునేందుకై వాడుకుంటూ బీసీ ల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుందని దాసు సురేశ్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం తమిళనాడులో మాదిరిగా బీసీల రిజర్వేషన్ 50 శాతానికి పెంచే ప్రయత్నాలు చేయకుండా బీసీ ఉద్యోగుల మెడపై కత్తిలా వేలాడుతున్న క్రిమిలేయర్ ను తొలగించకుండా చోద్యం చూస్తున్నదని ఎద్దేవా చేశారు.., బీసీ ఉద్యోగుల 8 లక్షల రూపాయల క్రీమీలేయర్ పరిమితిని పెంచడానికి కావలసిన కాల పరిమితి 2019 లోనే ముగిసినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా ఎటువంటి ఉద్యమాలు లేకున్నా రాత్రికి రాత్రే ప్రజలపై ఆపాదించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను ఇప్పటికే వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లో అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడటం విడ్డూరంగా ఉందన్నారు. 2020 లో సైతం 17 కులాలను తెలంగాణ ప్రభుత్వం బీసీలలో కలిపిందని ఈ తదంగం లో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్టు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు.. కొంతమంది బీసీ ప్రముఖులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బీసీల అవకాశాలను పణంగా పెడుతున్నారని ఆరోపించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ స్థాయిలో ఉన్న ప్రజలకు తెలియజేయడానికి, బీసీ ఓట్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యతను ఏర్పాటు చేయడానికి కరపత్రాలు జెండా ఎజెండాతో తాము సిద్ధంగా ఉన్నామని త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీసీ ప్రాతినిధ్యం బలంగా ఉన్న స్థానాలను రాజకీయంగా చైతన్యవంతం చేయడానికి తాము ప్రజా క్షేత్రం లోకి అడుగు పెట్టనున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కోర్ కమిటీ సభ్యులు దొంత ఆనందం, చాపర్తి కుమార్ గాడ్గే, బోనం ఊర్మిళ, ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, జన వికాస్ హరిత్ రుడా,తలకొక్కుల శ్రీశైలం, మంద మురళి, యార రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను పరిశీలించిన నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

### అపర భగీరథుడు..సీఎం కేసీఆర్



నార్కెట్ పల్లి వార్తా మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ ను నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పనులనుపర్యవేక్షించినారు.సంబంధిత అధికారులతో మాట్లాడి, జరుగుతున్న పనులను,ఇంకా జరుగవలసిన పనులు అడిగి తెలుసుకుని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను పరిశీలించడం జరిగింది.సంబంధిత అధికారులతో ఎస్ ఈ, ఈ ఈ, కాంట్రాక్టర్ లతో పర్యవేక్షణ చేయడం వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలో ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే ఆలోచన తో గౌరవ కేసీఆర్ ఆదేశాల మేరకు పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో, జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.వ్యవసాయ రంగానికి లక్ష ఎకరాలు సాగునీరు అందించే కార్యక్రమం గురించి, ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది వారు వెంటనే స్పందించి, ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేసి నీళ్లు పోయించాలని చెప్పారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రాజెక్టు ల్యాండ్ ఆక్వేషన్ కు కూడా రైతులు బాగానే సహకారమందిస్తున్నారు. ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా ఒప్పించి తగిన సహాయాన్ని అందిస్తామని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలలో పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టి సాగునీరు అందిస్తున్నారు.ముఖ్యంగా ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ.. ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యం తో అపర భగీరథుడు లాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్టు కు తానే ఇంజనీరు అయి నిర్మించారు. బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను అతి త్వరలో లక్ష మందితో సమావేశం పెట్టి సీఎం కేసీఆర్ గారి చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని చెప్పారు. మిగతా చిన్న చిన్న పనులు ఇంకా ఏమైనా ఉంటే వేగవంతం చేయాలని త్వరగా పూర్తి చేయాలని, అదికారులకు ఆదేశించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల ప్రజా ప్రతినిధులు, పరిసర గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జననాయాయగా మక్కల్ కట్చి పార్టీ (డీ.జే.ఏం.కె) సన్నాహక సమావేశం



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణంలో రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో ద్రావిడ జననాయాయగా మక్కల్ కట్చి పార్టీ (డీ.జే.ఏం.కె) సన్నాహక సమావేశము తన అసెంబ్లీ కమిటీ చైర్మన్ పురం సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి డీజే ఎం.కె జాతీయ అధ్యక్షులు సీఎం దాస్, రాష్ట్ర అధ్యక్షులు మాలిక్ ఖురేషి విచ్చేసి సూర్యాపేట నియోజకవర్గ తొలి మహిళా అభ్యర్థిగా అమృత, నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా పురం సంతోష్, నల్లగొండ అంబర్పేట నియోజకవర్గం అభ్యర్థిగా మాలిక్ ఖురేషి లకు బీఫాంలో అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇప్పుడున్న రాజకీయ పార్టీలలో అన్ని వారసత్వ పార్టీలు మాత్రమే ప్రతి రాజకీయ పార్టీలో అవినీతిమయం లో కూరుకుపోయాయి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డీజే ఎం కె పార్టీ కూడు గుడ్డ నీడ ఉచిత విద్య సమన్యాయం కొరకే స్థాపింపబడిందని ప్రభుత్వ రంగాలలో పనిచేసే వారికి ఈ రోజు పెన్షన్ ఇవ్వకుండా దాదాపు 33 ఏళ్లు సర్వీస్ లో ఉన్నా కూడా పెన్షన్ ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు. మా పార్టీలో 50 శాతం మహిళలకు టికెట్లు కేటాయిస్తామని పది నుండి పదిహేను శాతం పాత్రికయులకు సీట్లు కేటాయిస్తామని ఈరోజు సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి పురం సంతోష్ మాట్లాడుతూ నకిరేకల్ గడ్డపై డీజే ఎం కె పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుమిత్ర రాయి తదితరులు పాల్గొన్నారు



## సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింసను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల లోని సరస్వతి జూనియర్ కళాశాలలో జరిగిన మహిళా సెమినార్ లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోజుకు ఏదో ఒకచోట మహిళలపై దాడులు ,దౌర్జన్యాలు హత్యలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళలు వివక్షతకు గురవుతున్నారని అన్నారు. ప్రధానంగా డ్రగ్స్, మద్యం విచ్చలవిడిగా దొరకడం వలన మహిళలపై లైంగిక దాడులు పెరిగాయని అన్నారు. హింస లేని సమాజం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రభావతి కోరారు .ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత ,లోడే ప్రసన్నలక్ష్మి, పుల్లెంల సంతు, నల్ల ప్రియాంక ,ఏ .రామ సౌమ్య కవిత కళాశాల అధ్యాపక బృందం ,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభను జయప్రదం చేయాలి: చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్

చిట్యాల వార్తా మిర్రర్ : చిట్యాల లో ఈ నెల 11 12 తేదీలలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు చిట్యాల పట్టణంలోని కనకదుర్గ సెంటర్లో బహిరంగ సభ స్థలమును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో జరగనున్న కార్మిక పోరాటాలను పరిషత్ భవిష్యత్తు కర్తవ్యాలను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ,సిఐటియు నాయకులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .వివిధ కార్మిక సంఘాలు ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, జొర్రీగల వెంకన్న, సిఐటీయు నాయకులు కడగంచి నర్సింహ, నాగయ్య, యస్ ప్రతాప రెడ్డి, రమేష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసిన ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రంగారెడ్డి జిల్లా బి.యన్.రెడ్డి నగర్ సాహెబ్ నగర్ గ్రామంలో బొడ్రాయి పున:ప్రతిష్ఠించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా ఈరోజు ఉదయం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బొడ్రాయి వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు.అనంతరం బొడ్రాయి వ్యవస్థాపకులు కీ.శే.. ముద్దగౌని బాబయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సాహెబ్ నగర్ గ్రామ పెద్దలు బొమ్మిడి సత్తిరెడ్డి పెండ్యాల శ్రీనివాస్ గౌడ్ ముద్దగౌని సుమన్ గౌడ్ ముద్ద గౌని సత్యనారాయణ గౌడ్ నీళ్ల కృష్ణ గౌడ్ నక్కా రఘునందన్ యాదవ్ నక్కా శ్రీనివాస్ యాదవ్ దాసు గౌడ్ అంజన్ గౌడ్ పల్లె కృష్ణ గౌడ్ సోమయ్య నాగరాజు గౌడ్ కే. సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్న ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు ఉదయం నాగోల్ లోని కాత్యాయిని గార్డెన్స్ (గౌడ సంఘం) నందు శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు . ఈ మహా పడిపూజా కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు . ఈ పూజా కార్యక్రమంలో బద్దం గణేష్ గౌడ్ గురుస్వామి బద్దం వంశీ కృష్ణ గౌడ్ స్వామి శ్రీ రంజిత్ స్వామీ , బొబ్బిలి కిరణ్ స్వామి నిమ్మల శ్రీకాంత్ స్వామి పల్లె సీతారాములు గౌడ్ బద్దం సాయి గౌడ్ సతీష్ యాదవ్ శ్యామ్ సుందర్ రెడ్డి, నవీన్ మాహేందర్ తదితరులున్నారు .



## అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరయ్యాన అందెల

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నాదర్ గుల్ సర్దార్ నగర్ లో జరిగిన అయ్యప్ప పడిపూజ మహొత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. బడంగ్ పేట కార్పొరేటర్ అమితా శ్రీశైలం చారి కుమారుడు సందీప్ కన్నెస్వామి అయ్యప్పపూజలో పాల్గొని గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి సహా స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ లో జరిగిన కృష్ణకాంత్ అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు అశోక్ స్వామి గౌడ్ మహేందర్ గౌడ్ తో కలిసి హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు చేశారు

## మంత్రాల చెరువులోకి మురుగునీరు బంద్: ఆర్కెల కామేష్ రెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు డ్రైనేజ్ ద్వారా మురుగునీరు కొంత భాగంలో వస్తూ ఉండేది నేటితో అట్టి మురుగునీరు చెరువులోకి స్వస్తి పలికి పక్కా ప్రణాళిక ద్వారా ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి అందులో విలీనం చేశారని మీర్పేట్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కెల కామేష్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఏకైక మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాలనీలలో వారి సమస్యలను దగ్గరుండి పరిశీలించి వారికి శాశ్వత పరిష్కారాన్ని అందించే దిశగా అడుగులేస్తుంటే కావాలని కొంతమంది సోషల్ మీడియా ద్వారా తప్పుడు కథనాలు రాస్తున్నారు అభివృద్ధి చేయడం చేతకాదు చేస్తున్న వారికి చేయూతనియడం చేతకాదు ఎంతసేపు రంగు రాజకీయం తప్ప వేరే రాజకీయం తెలియదు. ఒకరంటారు చెరువుల సుందరీ కరణ అవసరమా అంటారు అభివృద్ధిని మరిచి డబ్బులు వృధా చేస్తున్నారు చెరువుల సుందరీకరణలో మహానుభావా మంత్రి ఎన్నిసార్లు మంత్రాల చెరువులో పర్యటించిన నీ పక్కన డివిజన్ ఏనాడైనా అక్కడున్న సమస్యలు ఇవి చాలా ఉన్నవి అని మంత్రి ముందుకు వచ్చి చెప్పే మీకు ధైర్యం లేదు పలు కాలనీలో అధ్యక్షులతో అనునిత్యం సంభాషిస్తూ వారి బాగోగుల కోసం మంత్రి కృషి చేస్తున్నారు కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చి డివిజన్లో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకెళ్తే ఏ ఒక్కరోజు కూడా ఏమయ్యింది ఏం జరుగుతుంది అని మంత్రి ముందుకు వచ్చి అభివృద్ధిలో మి వంతు పాత్రగా సలహాలు కూడా ఇవ్వలేకపోయారు మంత్రాల చెరువులో గుర్రపుడెక్క డెబ్బై శాతం తొలగింపు పూర్తయింది మరొక మహానుభావుడు అంటాడు చిన్న చిన్న గోతులు పడ్డాయి ఈ గోతులు పరిష్కరించలేకపోతున్నారు మంత్రి అయ్యా మహాను భావా కార్పొరేటర్ ఇంతకు నువ్వు ఏ పార్టీలో ఉన్నట్టు నువ్వు కార్పొరేటర్ లేక ఇంకా ఏమైనా కార్పొరేటర్ గా ఉన్నప్పుడు కార్పొరేటర్ విధివిధానాలు తెలుసుకోలేక చేతగాని వాడిలాగా ఇక్కడ గొయ్యిపడింది అక్కడ నీరు వస్తుంది అని ఫోటోలు పెట్టి చూపిస్తే లోకల్ కార్పొరేటర్ ఏం చేస్తున్నాడు ఈ పని కూడా చేయించుకోలేకపోతున్నావా ఈ కాలనీలకు పట్టిన శాపం గా మారింది అందుకే కాలనీ అధ్యక్షులు నీవల్ల సాధ్యం కాదు అని తెలుసుకొని మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ని నేరుగా కలిసి వారి సమస్యలని వెల్లపుచ్చుకొని మంత్రి తో సమస్యలు పరిష్కరించుకుంటున్నారు అన్ని డివిజన్లో కూడా దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి త్వరితగతిన అన్ని పనులు కూడా పూర్తయితాయని మంత్రి గారు హామీ ఇచ్చారని ఆర్కెల కామేష్ రెడ్డి తెలిపారు

# ప్రజాస్వామ్య హననం చేస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి




కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్7:ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలపై దాష్టీకాన్ని కనబరుస్తూ ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.ఈ ముట్టడి కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య యువజన సంఘం రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర లు మాట్లాడుతూ భారత దేశంలో గవర్నర్ ల వ్యవస్థ ప్రజల హక్కులను కాలరాసే విధంగా మారాయని దీనికి నిదర్శనమే గత 8 సంవత్సరాలుగా ప్రజల చేత ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంకుశ గవర్నర్ గిరీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామియుతంగా వ్యవహరిస్తోందని వారు ధ్వజమెత్తారు.అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు విఘాతంగా గవర్నర్ లు ప్రవర్తిస్తున్నారని వారు అన్నారు.కేంద్ర పాలకులకు కీలుబొమ్మలుగా గవర్నర్ లు మారారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని వారు ఉద్ఘాటించారు.వాస్తవానికి గవర్నర్ తమ విధులను మరచి రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానపరమైన అంశాలలో తలదూర్చడం, బిల్లులను ఆమోదించక పోవడం చట్ట విరుద్ధమే అని వారు ఆరోపించారు.గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని,ఆ వ్యవస్థను న్యాయ పరిధిలోని తేవాలని వారు డిమాండ్ చేశారు.రాజ్ భవన్ కు ముట్టడిగా తరలిన నేతలను ఖైరతాబాద్ చౌరస్తా వద్ద పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి గాంధీ నగర్ పోలీసు స్టేషన్ కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.అరెస్ట్ అయిన వారిలో సీపీఐ రాష్ట్ర నేతలు మారుపాక అనీల్ కుమార్,సృజన్ కుమార్,చందు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర నేతలు సురేష్,సత్య ప్రసాద్,సల్మాన్ బేగ్,మహమూద్,రాజ్ కుమార్,రాకేష్ లతో పాటు 30మంది ని అరెస్ట్ చేశారు.

# బాలికల జిల్లాపరిషత్ ఉన్నంత పాఠశాలలో డిక్షనరీలు అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## జగదాంబ పిరమిడ్ గుర్తు చిహ్నాలు అందజేసిన ఎమ్మెల్యే

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో జెడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నంత పాఠశాలలో విద్యార్థినులకు డిక్షనరి లను మరియు జగదాంబ పిరమిడ్ గుర్తు చిహ్నాలను అందజేసిన తర్వాత అమనగల్ ఎం ఆర్ సి భవన్ అవరణలో మండల స్థాయి బోధనోపకరణ కృత్యాల ప్రదర్శన టి ఎల్ ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నుచ్చు కుంట తండాలో అంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. జెడ్పిటిసి అనురాధ పత్యా నాయక్. సిఐ జాల ఉపేందర్. టిఆర్ఎస్ నాయకులు చుక్క నిరంజన్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



గుత్తి బాలస్వామి. పిఎసిఎస్ డైరెక్టర్ ఏనమల్ల రమేష్. విటాయిపల్లి రమేష్. జంతుక కిరణ్. తెలంగాణ ఉద్యమకారుడు వస్పుల రంజిత్ కుమార్. వడ్డేమోని శివకుమార్. పూసల భాస్కర్. కంబాలపల్లి అల్లాజీ.గుండమల్ల రాములు. సంబంధిత అధికారులు మండల గ్రామాల మరియు మున్సిపల్ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు**

**టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ : పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ మండలం దుబ్బ తండా గ్రామ పంచాయితీ పరిధిలోని బుడ్డ తండాకు చెందిన 30మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టి వి యన్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,సర్పంచులు ఇస్లావత్ లక్ష్మణ్, కావాటి అంజి,మాచర్ల అంజయ్య,రమావత్ తూలిసిరామ్,తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ సత్తా చూపాలి

**యూత్ కాంగ్రెస్ ను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం..**

**ప్రజా సమస్యలపై పోరాడే వారికే పదవులు..**

**సమస్యలను ఎండగడుతు ముందుకెళ్ళాలి.**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్**



హుజూర్‌నగర్, డిసెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చూపాలని,పార్టీ అధికారంలోకి రావడానికి,అధికార పార్టీ అక్రమాలన ఎత్తిచూపేలా ప్రజలలో చైతన్యం తీసుకువాలని హుజూర్ నగర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు బుధవారం పట్టణంలోని ఇందిరా భవన్ లో నియోజకవర్గ స్థాయి యూత్ విభాగం ముఖ్య నాయకుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ రావు ముఖ్య అతిధిగా హాజరైన ఈ సమావేశానికి విచ్చేసిన యువకులంతా పూర్తిగా యూత్ కాంగ్రెస్ టీ షర్టులు ధరించడం ప్రత్యేక ఆకర్షణ సంతరించుకుంది.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ..అన్ని మండలలాలో చురుకైన యువతతో ప్రతి గ్రామానికి కమిటీలు నియమిస్తామన్నారు.రానున్న కొత్త సంవత్సరం ప్రారంభం వరకు యూత్ కాంగ్రెస్ ను ప్రక్షాలను చేసి..పని చేసేవారితో నూతన మండల కమిటీల నియమిస్తామని తెలిపారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ సత్తా చూపిస్తామని తెలిపారు.అదేవిధంగా జనవరి నెలలలో అధికార పార్టీ మేనిఫెస్టోలో పెట్టి నిరుద్యోగులను మోసం చేసిన..నిరుద్యోగ భృతి ఇవ్వాలని నియోజకవర్గంలో 1000 మంది పెద్దఎత్తున నిరసన ర్యాలీని నిర్వహిస్తామని వెల్లడించారు.ప్రతిరోజు ఓ కొత్త కార్యక్రమంలో గ్రామాలనుండి,నియోజకవర్గ కేంద్రం వరకు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ధర్నాలు,నిరసన ర్యాలీ చేయడానికి యూత్ కాంగ్రెస్ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ విభాగాల సహకారంతో తమ వంతు పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యభూమిక పోషిస్తామని మహేష్ గౌడ్ వెల్లడించారు.సమీక్ష సమావేశానికి హాజరై విజయవంతం చేసినందుకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ పులి బాలకృష్ణ,ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్,పట్టణ అధ్యక్షులు రెడపంగు రాము,మండల అధ్యక్షులు శీలం చిరంజీవి,గరిడేపల్లి మండల యూత్ అధ్యక్షులు బచ్చులకూరి కృష్ణ,మండల యూత్ ఉప అధ్యక్షులు బత్తిని రాంబాబు,మఠంపల్లి మండల యూత్ అధ్యక్షులు తెల్లబాటి శ్రీనివాస్,నేరేడుచర్ల పట్టణ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,కరక్కాయల గూడెం గ్రామ యూత్ అధ్యక్షులు మద్ద వినయ్,చింతలపాలెం మండల యూత్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,పాలకీడు మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,నేరేడుచర్ల యూత్ మండల అధ్యక్షులు ఉప్పుల శ్రీను,మేళ్ళచెర్వు మండల అధ్యక్షులు సాధమ్ సత్యనారాయణ లకు ధన్యవాదములు తెలిపారు.

# శీతల రోష పతి తెలుగుదేశం పార్టీలో చేరిక



హుజూర్ నగర్ డిసెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా సంఘాల నాయకులు తెలుగుదేశం పార్టీ లో చేరారు. బుధవారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సిఐటియు మాజీ రాష్ట్ర నాయకులు శీతల రోశపతి, రైస్ మిల్లర్స్ వర్కర్స్ దినసరి కూలీల నియోజకవర్గ అధ్యక్షురాలు సాముల కోటమ్మ , గోపి లు పార్టీలో చేరారు. వీరికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో చేరిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ లికార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి , నల్లగొండ పార్లమెంటు అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గ ప్రసాద్ , రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన , హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, మఠంపల్లి మండల అధ్యక్షులు మాలోతునాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శిగా శీతల రోశపతి

శీతల రోషపతిని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ గారి ఆదేశాల మేరకు టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు బోస్ శీతల రోష పతి కి నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా రోష పతి కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు



## విద్యారంగాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

పరకాల : వార్త మిర్రర్ : కమలాపూర్ మండలోనీ వంగపల్లి, మరి పెల్లి గూడెం పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ సందర్శించాడు కళ్యాణ్ మాట్లాడుతూ. ఈ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగాన్ని పట్టించుకోలేదన్నారు ప్రైమరీ స్కూల్ 1 తరగతి నుండి ఐదో తరగతి వరకు ఒకే టీచర్ ఉండడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలన్నారు విద్యారంగ సమస్యలు పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## హైదరాబాదులో ఈ పరిస్థితి మారదా..?

హైదరాబాద్, వార్త మిర్రర్, డిసెంబర్ 7: హైదరాబాద్ లో పలు బస్ రూట్ లలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.బస్సుల నిండి ఫుట్పాత్ మీద వేలాడుతూ ప్రమాదకరమైన ప్రయాణం సాగిస్తున్నారు. మరీ ముఖ్యంగా సాయంత్రం సమయంలో ఇలాంటి ప్రయాణాలు ఎక్కువగా కనిపిస్తాయి.పైన మీరు చూస్తున్న ఫోటో దిల్ సుఖ్ నగర్ నుంచి ఇబ్రహీంపట్నం పోయే బస్సుది.ఈ ఒక్క రూట్ మాత్రమే కాదు.. ఇటీవల కోటిలో 218 పటాన్ చేరువు బస్సులోనూ ఇదే పరిస్థితి విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో,ఈ బస్సుల కొరత సమస్యను తీర్చాలని విద్యార్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.



## అశ్వంత్ జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో దక్షిణ తెలంగాణ జిల్లాల హెచ్ఎం టివి రీజినల్ కోఆర్డినేటర్ బబ్బురి అశోక్ గౌడ్ బంధువు కుమార్ రెడ్డి కుమారుడు అశ్వంత్ రాజ్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని యశ్వంత్ రాజుని అభినందించి ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు బిజెపి నాయకులు పాల్గొన్నారు



## ముస్లిం కమిటీ అధ్యక్షునికి సన్మానం

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 07 : ఇటీవల జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటీ ఎన్నికలలో పట్టణ అధ్యక్షుడిగా గెలుపొందిన మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తో పాటు కౌన్సిలర్ మహమ్మద్ షాకీర్ సిద్ధికి ని ముస్లిం మత పెద్దలు, యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఈద్గా, బిస్మిల్లా మసీద్ లలో వేరువేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి సహాయ సహకారాలు అందిస్తామని యూత్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రహాఫ్, ఎజాస్, మతిన్, సలీం అజహర్, షేక్ ఉస్మాన్, సయ్యద్ హుస్సేన్, రఫీ ఉల్లా, ఇలియాస్, సోహెల్,ఇర్ఫాన్, ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన పార్టీ కార్యకర్త కు నివాళులు అర్పించిన సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : గుండాల మండలం అంబాల గ్రామంలో మల్లెపాక పద్మ గుండాల మహిళా మోర్చా అధ్యక్షురాలు సోదరుడు అంబాల రాజు అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబాన్ని సుదగాని హరి శంకర్ గౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పార్థ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో మరాఠీ బీరప్ప పింగళి విజయ్ రెడ్డి నాగప్ప నర్రమాల బాలకృష్ణ రణమల్ల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేరేడు గొమ్ము తహసీల్దార్ కార్యాలయంలో ఇష్టరాజ్యం



## అడ్డగోలుగా ప్రభుత్వ అధికారుల పనితీరు

నేరడుగొమ్ము డిసెంబర్ 07 వార్త మిర్రర్ : నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని మారుమూల ప్రాంతా లైన ఉమ్మడి చందంపేట, నేరడు గొమ్ము మండలాల సంబంధించిన అధికారులు,వివిధ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, సమయ పాలన పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పను ల నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన రైతులు, ప్రజలు, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బుధవారం నేరడుగొమ్ము మండలంలో తహసీల్దార్ కార్యాలయానికి సమాచార హక్కు ప్రచార సమితి (ఆర్టిఐ) రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ 10:30 గంటలకు రాగా ఎవ్వరూ అందుబాటులో లేరు. ఈ సందర్భంగా కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నేరడు గొమ్ము మండలంలోని అధికారుల కోసం 10 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు ఎదురుచూసినా ఎవ్వరూ రాకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో పనిచేసే అధికారులు రైతులు కొనుగోలు చేసిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ లో భాగంగా హాజరవుతారు. మిగతా పని రోజులలో కార్యాలయంలో కొంత సిబ్బంది తప్ప ముఖ్యమైన అధికారులు కార్యాలయం పనులను చెప్పి సరిగ్గా హాజరు కావడం లేదని ఆయన తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోవడం కార్యాలయ సిబ్బంది దురుసుగా ప్రవర్తించడం పలుమార్లు జరిగిందని ఆయన అన్నారు..

### ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి



ఉమ్మడి చందంపేట అయినా నేరేడు గోమ్ము మండలంలో ఏ ప్రభుత్వ కార్యాలయం లో అయినా అధికారుల పనితీరు ఇలానే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు ఇప్పటికైనా స్పందించి తీరుపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని నేరడుగొమ్ము, చందంపేట మండలాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, సమయపాలన పాటించాలని సమాచార హక్కు సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ పై అధికారులను కోరారు.

# విద్యార్థులకు నిఘంటువు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు నిఘంటువులను పంపిణీ చేశారు. అనంతరం విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మండల స్థాయి బోధనోపకరనాల ప్రదర్శన మేళా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సామాజిక అంశాలతో భారీ సంఖ్యలో బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డీఈఓ సుశింద్రారావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, జడ్పీటీసీ అనురాధ, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, టీఆర్ఎస్ మున్సిపల్ కన్వీనర్ పత్య నాయక్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. ఎంపీడీఓ ఫారూక్, సీఐ ఉపేందర్, ఎంఈఓ సర్దార్, నోడల్ అధికారులు జంగయ్య, శంకరయ్య, కిషన్, లయన్ క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతర%శీ% నుచ్చుగుట్ట తాండలో స్వాముల ఈరుముడి కార్యక్రమములో పాల్గొన్నారు

# చల్లమల్ల కృష్ణారెడ్డి ని కలిసిన కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని కొత్తగూడెం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లామల్ల కృష్ణారెడ్డి నివాసంలో ఆయనను కలవడం జరిగింది. అనంతరం చలమల కృష్ణారెడ్డి వారితో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని కొన్ని కొన్ని అంశాల మీద చర్చించడం జరిగింది. ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తెలియపరిచే విధంగా పనిచేయాలని వివరించారు,వచ్చే ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరుకలిసి కట్టుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ రాచకొండ లింగస్వామి, సుర్కంటి యాదిరెడ్డి,బాలగోని పద్మయ్య, మర్ల లక్ష్మయ్య, గుత్త నరసింహ, బాలగోని దుర్గయ్య,కళ్లెం జంగారెడ్డి, కోడూరి నరసింహ,కందాల ఎల్లయ్య,రాచకొండ జంగయ్య, బాలగోని రాజు, కళ్లెం కొండల్ రెడ్డి, బక్క వంశి రెడ్డి, ఎండి తోఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారుల బ్రతుకులను బజారుపాలు చేస్తున్న మార్వాడీ షాపులను నియంత్రించాలి: కందుకూరి కిశోర్‌కుమార్



చౌటుప్పల్ వార్త మిర్రర్ : చేతివృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల పొట్టకొడుతున్న మార్వాడీ జ్యూవెల్లరీ షాపులను నియంత్రించి స్వర్ణకారుల కుటుంబాలను ఆదుకోవాలని విశ్వకర్మ స్వర్ణకార సంఘం చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కందుకూరి కిషోర్ కుమార్ అన్నారు.బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో స్వర్ణకారుల సమస్యలపై ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ చుట్టుపక్కల 500 కుటుంబాలు స్వర్ణకార వృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్నారని,మార్వాడీ వాళ్ళు పాన్ బ్రోకర్ షాపులను జ్యూవెల్లరీ షాపులుగా మార్చడం వల్ల రెండునెలల వ్యవధిలో ఐదుగురు స్వర్ణకార కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో మరిన్ని కుటుంబాలకు చావే శరణ్యంగా మారనుందని,వెంటనే మార్వాడీ షాపులను నియంత్రించి చేతివృత్తులను కాపాడాలని కోరడం జరిగింది.10 రోజుల క్రితం ఇట్టి విషయంపై మెమోరాండం అందజేయడం జరిగిందని తక్షణమే మార్వాడీ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం కార్యదర్శి ముటుకుల్లోజు శ్రవణ్ కుమార్, కోశాధికారి చొల్లేటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు దాసోజు సంపూర్ణ చారి, సహాయ కార్యదర్శి కూరెళ్ళ బ్రహ్మచారి, దాసోజు వెంకటాచారి, గోవర్ధన్,కూరెల్ల రామాచారి,బిక్షమాచారి,మారోజు పాండురంగాచారి,నాగేష్,ప్రదీప్,పాండు,ముమ్మడి శ్రీను,భగవంత చారి,మల్లికార్జున చారి,డి.రాము తదితరులు పాల్గొన్నారు.

# గీతపనివారల సంఘం అధ్యక్షునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బాలగోని మల్లేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల కొత్తగూడెం గ్రామంలో గీతపరివారల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా బాలగోని మల్లేష్ గౌడ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నీల్ల మల్లేష్, కార్యదర్శిగా బాలగోని పద్మయ్య, డైరెక్టర్లుగా తండ యాదయ్య, బాలగోని భూపాల్, ఐతగొని సుభాష్, బాలగోని యాదయ్య, బాలగోని రామకృష్ణ, ఐతగోని వెంకటేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన బాలగోని మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

# కొర్ర తండాలో రేషన్ షాపుని ప్రారంభించిన ఎమ్మెల్యే కుసుకుంట్ల



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని కొర్రతండా లో నూతన రేషన్ పంపిణీ కేంద్రాన్ని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జడ్పీటీసీ విరమళ్ల భానుమతి వెంకటేష్,పిఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగా రెడ్డి, సర్పంచులు లచ్చిరాం నాయక్, జైపాల్ రెడ్డి,పాపయ్య, ఎంపీటీసీ విజయ దశరథ్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు గఫూర్, ఇంద్రసేనారెడ్డి, పాశం ఉపేందర్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసిన చాలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము లక్ష్మయ్య కుమారుడు కొమ్ము భూపతి మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న పీసీసీ సభ్యులు,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి లింగోజిగూడెం విచ్చేసి భూపతి పార్థీవదేహానికి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పి, తక్షణ సాయం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు ఊదరి శ్యామ్,బోయ దేవేందర్,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎర్రగోని లింగస్వామి,ఎదుళ్ల అరవింద్ రెడ్డి,కళ్లెం దయాకర్ రెడ్డి, బండమిది వెంకటేష్, బోసి శంకర్,ఎర్రగోని నవీన్,బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దళిత గృహాల సంక్షేమ సంఘం వాంబే కాలనీ అధ్యక్షుడిగా కమ్మరి నారాయణచారి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్: రంగారెడ్డి జిల్లా హస్తినాపురం డివిజన్ నందనవనం వాంబే కాలనీ ప్రజల సహకారంతో కాలనిలో నెలకొన్న సమస్యలు పై నిరంతరం అందుబాటులో ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేస్తానని నూతనంగా ఎన్నుకోబడిన వాంబే కాలనీ అధ్యక్షులు కమ్మరి నారాయణ చారి అన్నారు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వాంబే కాలనీ అధ్యక్షులు కమ్మరి నారాయణ చారి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు అభివృద్ధిపై పరిష్కార దిశగా స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అలాగే స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తో కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని నాకు సహకరించిన వాంబే కాలనీ మాజీ అధ్యక్షులు సంచి విష్ణుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిపెట్ నరేష్ కుమార్ బట్టు దాస్ దర్గా శీను రాధమ్మ బాలమ్మ శ్రీకాంత్ గౌడ్ విష్ణు గౌడ్ శ్రీధర్ గౌడ్ సామ్లా నాయక్ రెడ్డి మాల కృష్ణ మణెమ్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ భృతి మోసపూరిత వాగ్దానం

## యూత్ కాంగ్రెస్ నాయకులు రామవత్ సేవ నాయక్



కొండ మల్లేపల్లి డిసెంబర్ 07 వార్త మిర్రర్ : తెరాస పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి గద్దెనిక్కిన కేసీఆర్ యువకులను మోసం చేశారని ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఊసు ఎత్తకుండా యువత భవిత నిర్వీర్యం చేశారని కొండమల్లేపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు రామవత్ సేవ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో ఇంటికొక ఉద్యోగం ఇస్తానని, ఉద్యమ సమయంలో మన నిధులు, నీళ్లు, నియామకాలు అని చెప్పి యువతని మోసం చేసి 1200 మంది విద్యార్థుల బలిదానాల వల్ల వచ్చిన తెలంగాణకు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ విద్యార్థుల భవిష్యత్తును మరిచి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువత భవితను నిర్వీర్యం చేశారని అన్నారు. రెండవ సారి ఎన్నికల సమయంలో మళ్ళీ గద్దెనెక్కడం కోసం నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి ప్రతి నెల 3016/- రూపాయలు ఇస్తానని చెప్పి నాలుగేళ్లు గడిచిన ఇంతవరకు ఒక్క రూపాయి ఇవ్వకుండా నిరుద్యోగులను బలి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికి అయిన యువకులకు కేసీఆర్ బాకీ పడిన నాలుగు సంవత్సరాల భృతి డబ్బులు 1,44,768/- రూపాయలు వెంటనే చెల్లించాలని యూత్ కాంగ్రెస్ కొండమల్లేపల్లి నాయకులు రామవత్ సేవ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దేవరకొండ బాలుర జూనియర్ కళాశాలలో అక్రమ నిర్మాణాలు నిర్మించవద్దు

## ఏబివిపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్



దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ : దేవరకొండ బాలుర జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి రెండు ఎకరాల ఖాళీ స్థలంలో ప్రభుత్వానికి సంబంధించిన టువంటి మార్కెట్ యార్డు కాంప్లెక్స్ లు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ యొక్క నిర్మాణం జరిగితే కళాశాల ప్రాంగణంలో రాబోవు రోజులలో విద్యార్థులకు తీవ్ర నష్టం చేకూరుతుందని ఏ బి వి పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ తెలిపారు... ఈ నూతన మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్ ఆలోచనలు ఉంటే విరమించుకోవాలి అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ని డిమాండ్ చేస్తున్నాం. మళ్లీ నిర్మాణంపై సన్నాహాలు చేపడితే దేవరకొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు..

# ప్రధాని మోడీ షర్మిలకు ఫోన్చేయడంలో ఆంతర్యం

## షర్మిల వెనక ఉందెవరో తేలిపోయిందిమంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్,డిసెంబర్7 : వార్డు మెంబర్ కాలేని వైఎస్ షర్మిలను ప్రధాని పలకరించడం విడ్డూరంగా ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. దీనిని బట్టి షర్మిల ఎవరు వదిలిన బాణమో అని స్పష్టం అయ్యిందన్నారు. తాము ముందునుంచి చెబుతున్నట్లుగానే షర్మిల వెనక బిజెపి ఉందన్నారు. వారి ప్రోత్సాహంతోనే ఇక్కడ రాజకీయాలకు దిగారని అన్నారు. బిజెపి కుట్రలు టిఆర్ఎస్ ముందు సాగవని అన్నారు. మానుకోటలో కొత్తగా నిర్మించిన మెడికల్ కళాశాల, కలెక్టరేట్ భవనాలను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్... ఈ నెల 15 లోపు ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోటకు వస్తారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్ ఇద్దరు కూడా తెలంగాణ ద్రోహులేనని విమర్శించారు. నోరు, నాలుక అదుపులో పెట్టుకొని పాదయాత్ర చేసుకో అని షర్మిలను ఘాటుగానే మంత్రి సత్యవతి హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రులను, ఎమ్మెల్యేలును, ఎంపీలను ఏమైనా అంటే టీఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని, దానికి తాము బాధ్యులం కామన్నారు. బురదజల్లే మాటలు మానాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 2.25 లక్షల ఉద్యోగాలిచ్చింది. ప్రైవేట్ సెక్టార్‌లో 17 లక్షలు జాబ్‌లు కల్పించింది. కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు పోయేలా ప్రైవేటీకరణ చేస్తున్నదని మంత్రి అన్నారు. ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రలో భాగంగా ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెట్టేలా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఇచ్చినన్ని ఉద్యోగాలు మరెక్కడా ఇవ్వలేదన్నారు.



## బంగారు తెలంగాణలో ఉద్యమకారుల బ్రతుకులు భారమైంది

**టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీరాముల నర్సింహా**

**తెలంగాణ ఉద్యమంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక మంది యువకులు విద్యార్థులు పాల్గొన్నారు సొంత పనులను వదులుకొని కుటుంబం విడిచి ఇంటికి దూరంగా ఉంటూ రాష్ట్రంలో జరిగిన ధర్నాలు, రాస్తారోకాలు, సడక్ బంద్, మిలియన్ మార్చ్ లో పాల్గొన్నారు తెలంగాణ జెండాని భుజంపై ఎత్తుకొని రాష్ట్ర మంత్రులు పర్యటించిన ఉద్యమాన్ని పరుగులు తలచిన అనేకమంది ఉద్యమకారులు ఉన్నారు. వారి పోరాట ఫలం అనేకమంది బలిదానాలను బలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయింది నేడు తెలంగాణలో వారి బ్రతుకులు మారుతాయి అని కుటుంబంలో ఆనందంగా గడుపుదామని ఆశించారు కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి తెలంగాణ లో నేటి వరకు కుటుంబ భారాన్ని మోయలేని వారెందరో అలాంటి వారిపై ప్రత్యేక కథనం.**



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: సంస్థాన్ నారాయణపురం మండలంలోని మండలంలోని వావిలపల్లి పల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల నర్సింహ తండ్రి గోపాల్ ప్రొత్సహంతో విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వారు ఆ తర్వాత అతని తండ్రి పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరునిగా గ్రామంలో అనేక సమస్యలపై పనిచేశారు, విద్యార్థి నాయకునిగా కొనసాగుతున్న సమయంలో మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనది 2001లో కేసీఆర్ న్యాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమంలో శ్రీరాముల నరసింహ తనవంతుగా ఉద్యమంలో చేరాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న సమయంలో తన తండ్రి సహకారం ప్రోత్సాహం చాలా ఉన్నదని అతను అంటుంటాడు అప్పట్లో రాష్ట్రంలో జరిగిన ధర్నాలు, రైల్వే సడక్ బంద్,వంటావార్పు, ప్రభుత్వ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వన ఏ మూలన సభలు జరిగిన ఆ సభలో పాల్గొనేవారు ఆ సమయంలో మండల కేంద్రంలో గ్రామాలలో జరిగిన నిరసనలో కూడా పాల్గొన్నారు తెలంగాణ ప్రజలలో తీసుకుపోయి చైతన్య పరిచే క్రమంలో మండలంలోని అన్ని గ్రామాలలో సందర్శించి అతని నాయకత్వంలో 120 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. నారాయణపురం మండల కేంద్రంలో 196 రోజులు దీక్ష కార్యక్రమానికి అన్ని వర్గాల మతాల కులాల ప్రజలను సమీకరించి దీక్ష కార్యక్రమాలు విజయవంతం చేశారు 2001 ప్రారంభమైన అతని ఉద్యమ ప్రస్తావనం రాష్ట్ర ఏర్పాటు అయ్యే వరకు ఆనాడు కష్టకాలములో టిఆర్ఎస్ పార్టీకి అందుబాటులో ఉంటూ టిఆర్ఎస్ క్యాడర్ నిర్మాణం చేశారు.ఈ సమయంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా మూడు పర్యాలు, గ్రామ అధ్యక్షునిగా, మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2009 నవంబర్ 29న కెసిఆర్ అమర నిరాహార దీక్ష కు ఖమ్మం పోతున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసి కేసీఆర్ ని చిత్రహింసలు పెడుతున్నారని తెలుసుకొని వాయిల్ల పల్లి గ్రామంలో బస్సు అద్దాలు ధ్వంసం చేసి ఆ కేసులో 14 రోజులు జైలు శిక్ష అనుభవించిన శ్రీరాముల నరసింహ.తనకున్న ఎకరం భూమి ఉద్యమ ఖర్చుల కోసం అమ్ముకొని ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల వలన తట్టుకోలేక తన కుటుంబాన్ని పోషించుకుంటూ గుమస్తాగా పనిచేస్తూ కాలం ఎల్లాతీస్తున్నాడు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను ఆదుకుంటే వారు చేసిన ఉద్యమాలను గుర్తించాలని అంటున్నారు



## పేక మేడలా కూలుతున్న బంగ్లా బ్యాటింగ్ ఆర్డర్.. వెంటవెంటనే మూడు వికెట్లు పడగొట్టిన సుందర్

భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాదేశ్ జట్టు పరుగులు రాబట్టడానికి నానా తంటాలు పడుతోంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో బ్యాటర్‌లకు పరుగులు రాబట్టడం కష్టంగా మారింది. దానికి తోడు భారత్ బౌలర్ల పదునైన బౌలింగ్ ధాటికి బంగ్లా బ్యాటర్‌లు విలవిల్లాడుతున్నారు.దాంతో బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఆర్డర్ పేక మేడలా కూలుతోంది. దాంతో 19 ఓవర్లలో బంగ్లాదేశ్ జట్టు 6 వికెట్లు కోల్పోయి కేవలం 71 పరుగులు మాత్రమే చేయగలిగింది. రెండో ఓవర్ ఐదో బంతికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఓపెనర్ అనముల్ హక్ (11) ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అప్పటికి జట్టు స్కోరు కూడా 11 పరుగులు మాత్రమే. ఆ తర్వాత 10వ ఓవర్ రెండో బంతికి జట్టు స్కోరు 39 పరుగులు ఉన్నప్పుడు మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లోనే కెప్టెన్ లిటన్ దాస్ (7) క్లీన్ బౌల్డ్ అయ్యాడు.ఆ తర్వాత 52 పరుగుల వద్ద 14వ ఓవర్ మొదటి బంతికి ఊపు మీదే ఉన్నట్లు కనిపించిన నజ్ముల్ హుస్సేన్ షాంటో (21) ఉమ్రాన్ మాలిక్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. ఆ తర్వాత 17వ ఓవర్ ఆఖరి బంతికి షకీబ్ అల్ హసన్ (8) వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో శిఖర్ ధవన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అప్పటికి జట్టు స్కోరు 66 పరుగులు మాత్రమే. ఆ తర్వాత 19వ ఓవర్ ఐదో బంతికి ముష్ఫికర్ రహీం (12).. సుందర్ బౌలింగ్‌లోనే శిఖర్ ధవన్‌కే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.అప్పటికి జట్టు స్కోరు 18.5 ఓవర్లలో 5 వికెట్లకు 69 పరుగులు. ఆ తర్వాత బంతికే సుందర్ బౌలింగ్‌లోనే అఫీఫ్ హుస్సేన్ పరుగులేమీ చేయకుండానే బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత మహ్మదుల్లాకు తోడుగా మెహదీ హసన్ క్రీజులోకి వచ్చాడు. గత మ్యాచ్‌లో గెలుపు తీరానికి చేరిన భారత జట్టును మెహదీ హసన్ అద్భుత ఆట తీరు కనబర్చి ఓటమిపాలు చేసిన సంగతి తెలిసిందే.

# ముగిసిన బంగ్లా ఇన్నింగ్స్.. ఇండియా టార్గెట్ 272 రన్స్

భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డేలో ఆతిథ్య బంగ్లా జట్టు తొలుత వెంటవెంటనే వికెట్లను కోల్పోయినప్పటికీ ఆ తర్వాత పుంజుకుని పరుగుల వరద పారించింది. 69 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న జట్టును మహ్మదుల్లా, మెహదీ హసన్ తమ అద్భుత ఆట తీరుతో గాడిలో పెట్టారు. మెహదీ హసన్ సెంచరీ (83 బంతుల్లో 100) చేసి జట్టును ఆదుకున్నాడు. దాంతో నిర్ణీత 50 ఓవర్లలో బంగ్లాదేశ్ 7 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోర్ చేసింది.భారత జట్టు ముందు 272 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ రెండో ఓవర్ ఐదో బంతికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఓపెనర్ అనముల్ హక్ (11) వికెట్ కోల్పోయింది. 10వ ఓవర్ రెండో బంతికి కెప్టెన్ లిటన్ దాస్ (7) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత 52 పరుగుల వద్ద 14వ ఓవర్ మొదటి బంతికి ఊపు మీదే ఉన్నట్లు కనిపించిన నజ్ముల్ హుస్సేన్ షాంటో (21) ఉమ్రాన్ మాలిక్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. తర్వాత 17వ ఓవర్ ఆఖరి బంతికి షకీబ్ అల్ హసన్ (8) వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో శిఖర్ ధవన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు.19వ ఓవర్ ఐదో బంతికి ముష్ఫికర్ రహీం (12) కూడా సుందర్ బౌలింగ్‌లోనే శిఖర్ ధవన్‌కే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత బంతికే సుందర్ బౌలింగ్‌లోనే అఫీఫ్ హుస్సేన్ పరుగులేమీ చేయకుండానే బౌల్డ్ అయ్యాడు. అనంతరం మహ్మదుల్లాకు తోడుగా మెహదీ హసన్ క్రీజులోకి వచ్చాడు. ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ ఏడో వికెట్‌కు



148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. జట్టు స్కోరును 200 పరుగులు దాటించారు. ఆఖరికి 47వ ఓవర్‌లో ఉమ్రాన్ మాలిక్ వారి భాగస్వామ్యానికి తెరదించినా.. క్రీజులోకి వచ్చిన నజుమ్ అహ్మద్ (18) వేగంగా పరుగులు రాబట్టాడు.

# ఉమ్రాన్ బౌలింగ్‌లో మహ్మదుల్లా ఔట్.. ఏడో వికెట్ కోల్పోయిన బంగ్లాదేశ్

భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డేలో బంగ్లా జట్టు తొలుత వెంటవెంటనే వికెట్లను కోల్పోయినప్పటికీ ఆ తర్వాత పుంజుకుంది. 69 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న జట్టును మహ్మదుల్లా, మెహదీ హసన్ ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా ఆచిచూతి ఆడుతూనే చెత్తబంతి పడినప్పుడల్లా బౌండరీలు కొడుతూ జట్టు స్కోరును పరుగులు పెట్టించారు.ఏడో వికెట్‌కు 148 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ దశలో 47వ ఓవర్ మొదటి బంతికి మహ్మదుల్లా ఔటయ్యాడు. ఉమ్రాన్ మాలిక్ బౌలింగ్‌లో కీపర్ కేఎల్ రాహుల్‌కు క్యాచ్ మహ్మదుల్లా వెనుదిరిగాడు. దాంతో జట్టు స్కోరు 47.1 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 217 పరుగులుగా ఉంది.అంతకుముందు రెండో ఓవర్ ఐదో బంతికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఓపెనర్ అనముల్ హక్ (11) ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. 10వ ఓవర్ రెండో బంతికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లోనే కెప్టెన్ లిటన్ దాస్ (7) క్లీన్ బౌల్డ్ అయ్యాడు.ఆ తర్వాత 52 పరుగుల వద్ద 14వ ఓవర్ మొదటి బంతికి ఊపు మీదే ఉన్నట్లు కనిపించిన నజ్ముల్ హుస్సేన్ షాంటో (21) ఉమ్రాన్ మాలిక్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. ఆ తర్వాత 17వ ఓవర్ ఆఖరి బంతికి షకీబ్ అల్ హసన్ (8) వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో శిఖర్ ధవన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. 19వ ఓవర్ ఐదో బంతికి ముష్ఫికర్ రహీం (12) కూడా సుందర్ బౌలింగ్‌లోనే శిఖర్ ధవన్‌కే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు 18.5 ఓవర్లలో 5 వికెట్లకు 69 పరుగులు మాత్రమే.ఆ తర్వాత బంతికే సుందర్ బౌలింగ్‌లోనే అఫీఫ్ హుస్సేన్ పరుగులేమీ చేయకుండానే బౌల్డ్ అయ్యాడు. అనంతరం



మహ్మదుల్లాకు తోడుగా మెహదీ హసన్ క్రీజులోకి వచ్చాడు. ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ 148 పరుగుల భారీ భాగస్వామ్యంతో జట్టు స్కోరును 200 పరుగులు దాటించారు. ఆఖరికి 47వ ఓవర్‌లో ఉమ్రాన్ మాలిక్ వారి భాగస్వామ్యానికి తెరదించాడు.



## టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్

భారత్, బంగ్లాదేశ్ మూడో వన్డేల సిరీస్‌లో భాగంగా ఇవాళ ఇరుజట్ల మధ్య రెండో వన్డే జగనుంది. బంగ్లాదేశ్ కెప్టెన్ లిటన్ దాస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో స్వల్ప మార్పు జరిగింది. షాబాజ్ స్థానంలో అక్షర్ పటేల్‌కు తుది జట్టులో చోటు కల్పించారు. కాగా, మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే తొలి వన్డే నెగ్గిన ఆతిథ్య బంగ్లాదేశ్ జట్టు 1-0 ఆధిక్యంలో ఉన్నది.సిరీస్ నెగ్గాలంటే భారత్ ఈ మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిన అవసరం ఉన్నది. ఒకవేళ బంగ్లాదేశ్ గెలిస్తే సిరీస్ చేజారిపోతుంది. తొలి వన్డేలో భారత బ్యాటింగ్ ఆర్డర్ పేక మేడలా కూలిపోయింది. కేఎల్ రాహుల్ మినహా ఏ ఒక్కరూ సరైన ప్రదర్శన చేయలేకపోయారు. ఆ తర్వాత బౌలర్‌లు రాణించడంతో భారత్ విజయం ఖాయమనించింది. కానీ ఆఖరికి బంగ్లా బ్యాటర్‌లు 10వ వికెట్ 50కి పైగా పరుగులకు పైగా భాగస్వామ్యం నెలకొల్పి భారత విజయావకాశాలను తుడిచిపెట్టారు.

# 40 నిమిషాల్లో 4 గోల్స్

ప్రతిష్ఠాత్మక ఫిఫా ప్రపంచకప్‌లో సంచలనాల పర్వం కొనసాగుతున్నది. టైటిల్ ఫేవరెట్లు అనుకున్న జట్లు అభిమానులను తీవ్ర నిరాశలో ముంచుతూ అనూహ్య పరాజయాలతో నిష్క్రమిస్తున్నాయి. ఓవైపు కొరియాపై ఘన విజయంతో బ్రెజిల్ క్వార్టర్స్‌లోకి దూసుకెళితే.. స్పెయిన్‌కు మొరాకో దిమ్మతిరిగే షాక్



ఇచ్చింది. నెయ్‌మర్ రాకతో కొత్త జోష్‌తో బరిలోకి దిగిన సాంబా టీమ్ కొరియాపై నాలుగు గోల్స్‌తో విరుచుకుపడితే..తమ కంటే తక్కువ ర్యాంక్‌లో ఉన్న మొరాకో డిఫెన్స్‌ను స్పెయిన్ నిలువరించలేకపోయింది. పెనాల్టీ షూటౌట్‌లో స్పెయిన్‌ను మొరాకో నాకౌట్ చేసింది. ఫిఫా ప్రపంచకప్ అభిమానులను కట్టిపడేస్తున్నది. ప్రతీ మ్యాచ్ ఫ్యాన్స్‌కు కావాల్సినంత మజాను అందిస్తున్నది. ఊహించని మలపులతో మెగాటోర్నీ థ్రిల్లర్‌ను తలపిస్తున్నది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా భావించిన బ్రెజిల్ తమదైన శైలిలో ముందంజ వేస్తే పడుతూ లేస్తూ సాగిన స్పెయిన్ నిరాశజనక ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో బ్రెజిల్ 4-1తో కొరియాపై ఘన విజయం సాధించింది. వరుసగా ఎనిమిదో సారి ప్రపంచకప్ క్వార్టర్స్‌కు అర్హత సాధించిన బ్రెజిల్ తరఫున వినిసియస్(7ని), నెయ్‌మర్(13ని), రిచర్లీసన్(29ని), లుకాస్ పకెటా(36ని) గోల్స్ చేయగా, పైక్ షెంగ్వు(76ని) కొరియాకు ఏకైక గోల్ అందించాడు.



## వెయిట్ లిఫ్టర్ మీరాబాయ్ ఖాతాలో మరో పతకం.. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ రెజ్లర్ మీరాబాయ్ ఛాను రజత పతకం నెగ్గింది. మణికట్టు గాయంతో బాధపడుతూ కూడా మీరాబాయ్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. టోక్యో ఒలింపిక్స్ రజత పతకం సాధించిన మీరాబాయ్.. కొలంబియాలోని బగోటాలో జరుగుతున్న ఈ టోర్నీలో కూడా మహిళల 49 కేజీల విభాగంలో మొత్తం 200 కేజీల బరువు ఎత్తి రజతం గెలుచుకుంది.మీరాబాయ్ ఛాను స్నాచ్‌లో 87 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 113 కేజీల బరువు ఎత్తింది. క్లీన్ అండ్ జర్క్‌లో 113 కేజీల బరువు ఎత్తడం ద్వారా మీరాబాయ్ తన అత్యుత్తమ ప్రదర్శన చేసింది. చైనాకు చెందిన జియాంగ్ హిహువా 206 కేజీల (93ం113) బరువు ఎత్తడం ద్వారా తొలి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ దక్కించుకుంది. చైనాకు చెందిన మరో క్రీడాకారిణి హౌ జిన్‌హువా 198 కేజీల (89ం109) బరువు ఎత్తి కాంస్యం పతకం నెగ్గింది.

## రోహిత్ కెప్టెన్సీపై ఓటింగ్ యువరాజ్ సింగ్ ఎన్ని పాయింట్స్ ఇచ్చాడంటే

ఇటీవల కీలక మ్యాచుల్లో టీమిండియా ఓడిపోతూ అభిమానుల్ని తీవ్ర నిరాశపరుస్తున్న విషయం తెలిసిందే. కెప్టెన్ రోహిత్ శర్మసైతం దూకుడుగా ఆడాల్సిన సమయంలో చేతులెత్తేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హిట్‌మ్యాన్‌కు యువరాజ్‌సింగ్ బాసటగా నిలిచారు. ఓ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్‌సైట్ రోహిత్ కెప్టెన్సీపై పోల్ నిర్వహించింది. ఈ పోల్‌లో అభిమానులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కాగా, యువరాజ్‌సింగ్‌సైతం ఈ పోల్‌లో పాల్గొని రోహిత్ కెప్టెన్సీపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. రోహిత్‌కు 10కి-10 మార్కులు వేశారు.టీమిండియా పూర్తిస్థాయి కెప్టెన్‌గా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టి ఇప్పటికే ఏడాది పూర్తయింది. కోహ్లి తప్పుకున్న తర్వాత జట్టు పగ్గాలు అందుకున్న అతని కెప్టెన్సీలో భారత జట్టు మంచి విజయాలే సాధించింది. అయితే పెద్ద టోర్నీల్లో బోల్తా పడుతుండటం కాస్త ఇబ్బందిగా మారింది. ఇటీవల రోహిత్ నేతృత్వంలో జరిగిన టీ20 ప్రపంచకప్‌లోనూ జట్టు విఫలమైంది. కాగా, వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ముందు.. టీమిండియా బ్యాటింగ్ వైఫల్యం బయటపడటం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి వన్డేలో భారత జట్టు విఫలమైన విషయం తెలిసిందే. ఆల్‌రౌండ్ వైఫల్యంతో పరాజయం పాలైంది. హోరాహోరీగా సాగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో బంగ్లా వికెట్ తేడాతో గెలుపొందింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038